TIMES OF VARTHA (29-06-2025)1234_times of varha main (13-2).qxd 6/29/2025 6:24 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ ఆదివారం, 29 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 338 పేజీలు 08 వెల : 6/-


# 'ఇందిరమ్మ ఇండ్ల' నిర్మాణాల్లో అవినీతి..

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేదోడి సొంతింటి కల సహకారం అవుతుందంటున్న ప్రభుత్వం
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లోన్లు ఇప్పిస్తామంటూ ఇందిరమ్మ కమిటీ సభ్యుల దోపిడీ
- కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేసిన నేతలందరూ పార్టీకి సైడ్?
- అధికార దర్పం కోసం కాంగ్రెస్‌లో చేరిన వలస నేతల హవా
- భవిష్యత్తులో జరుగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ మనుగడకు పొంచి ఉన్న ప్రమాదం



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకాన్ని ప్రారంభిస్తున్న సీఎం (ఫైల్ ఫోటో)


18వ వార్డ్ ఇందిరమ్మా కమిటీ సభ్యుడు అందే నరేష్ లోన్ ఇప్పిస్తానని రూ.20వేలు తీసుకున్నాడని ఆరోపిస్తున్న బాధితులు

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి

నిరాశ్రయులైన నిరుపేద కుటుంబాల ఇండ్ల నిర్మాణం, వారి జీవన పరిస్థితులను మెరుగుపరచడం, సామాజిక సంమ్మిళితత్వాన్ని ప్రోత్స హించడం, తదనంతరం రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడటమే గాక, ఇండ్లు లేని వారి కుటుంబాలకు గౌరవ ప్రద గృహాలను అందించడంతో వారి సొంతింటి కల సహకారమౌతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని అట్టహాసంగా గత మూడు నెలల క్రితం ప్రారంభించారు. పేద కుటుంబాల పాలిట వరంగా మారిన ఈ పథకం కాంగ్రెస్‌లో అధికార దర్పం కోసం చేరిన వలస దళారుల కారణంగా ఆటకెక్కుతోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు లోన్లు ఇప్పిస్తామంటూ స్వయాన కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ సభ్యులే లబ్ధిదారుల నుండి డబ్బు దండుకోవడంతో ఇందిరమ్మ పేదల సొంతింటి కల చెదిరిపోనున్నదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కొందరేమో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఆత్మహత్యలకు పాల్పడుతుంటే, రేషన్ కార్డులు రాలేదని టీవీ టవర్లుఎక్కి నిరసనలు తెలుపుతుంటే, ఇంద్రమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుల నుండి సొంత పార్టీ నాయకులే డబ్బులు వసూలు చేయడం పట్ల ప్రజలు ఆశ్చర్య చకితులౌతున్నారు.

పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్న పేదల ప్రభుత్వ అని సీఎం, సంబంధిత మంత్రులు, ఎమ్మెల్యేలు కలెక్టర్లు కింది స్థాయి ఉద్యోగస్తులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. కాగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలలో, నిర్మాణ విషయంలో ప్రభుత్వ నిబంధనలకు ఎవరైనా అతిక్రమించరాదని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి గతంలో స్పష్టం చేసిన విషయం తెలిసింది. ప్రజల విశ్వాసాన్ని, వారి కలలను సహకారం చేయడానికి చేపట్టిన ఈ పథకంలో సొంత పార్టీ నేతలే దళారులుగా మారి పేద లబ్ధిదారులు నుండి డబ్బులు వసూలు చేస్తుంటే నిఘా సంస్థలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళడంలో విఫలమవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. అంతేగాక అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు ఎంపిక చేయాల్సిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు సొంత బంగ్లాలు, డబ్బులు ఉన్నవారికి ఇందిరమ్మ వార్డ్ కమిటీలు ఎంపిక చేశారని బాహాటంగా పలువురు ఆరోపిస్తున్నారు. మరికొందరైతే ఉన్న ఇంటిని కూల్చుకొని ఇద్దరమ్మా ఇల్లును కట్టుకునేందుకు సిద్ధమవుతున్నారని ప్రతిచోట ఆరోపణలు గుప్పు మంటున్నాయి.

మరి కొన్ని చోట్ల అయితే, కాంగ్రెస్ నాయకుల దృష్టికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో చోటు చేసుకుంటున్న అవినీతి ఆరోపణలు తీసుకెళ్తే... కమిటీ సభ్యులు సంపాదిస్తే.. సంపాదించుకోని.. మీ కేమిటనీ సమర్ధించుకోవడం పరోక్షంగా అవినీతికి పాల్పడుతున్న వారికి మద్దతు పలికినట్లేనని సాక్షాత్తు కాంగ్రెస్ నాయకులే ఆరోపించడం శోచనీయం. అందుకు అనుగుణంగా ఇండ్ల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన గ్రౌండ్ చేసేందుకు అధికారులతో జిల్లా కలెక్టర్ తోబాటు సంబంధిత అధికారులు కమిటీలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రదేశాలను జియో ట్యాగింగ్ సైతం అధికారులు చేయాల్సిస్తుంది. అయితే ఇదే అదునుగా కొందరు నేతలు లబ్ధిదారులకు తామే ఐదు లక్షల లోన్ ఇప్పిస్తాం. ఇందులో కొంత భాగం సంబంధిత అధికారులకు ఇవ్వాల్సి ఉంటుందని లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు నచ్చచెప్పి, వేలాది రూపాయల వసూళ్ల పర్వాన్ని శ్రీకారాన్ని చుట్టినట్లు పనులు రాజకీయ నాయకులు ఆరోపిస్తున్నారు. అందుకు సాక్ష్యంగా భువనగిరి పట్టణ 18 వ వార్డుకు చెందిన దాసారం అంజమ్మ తన సొంతింటి కల నెరవేర్చుకునేందుకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం పట్టా ను ప్రభుత్వం మంజూరు చేసింది. ఎంతో ఆశ పడి నిబంధనలు మేరకు బున్యాది తీసి బేస్మెంట్ నిర్మించినా నన్నారు. ఈ పనుల నిర్వహణ కోసం మున్సిపల్ అధికారులు ఎంపిక చేసిన వార్డ్ డెవలప్మెంట్ అధికారులు ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు సకాలంలో సంబంధిత వార్డు అధికారులు ముగ్గుపూసి లబ్ధిదారులు సూచించిన స్థలంలో బునాది తీసి నిర్మించిన బేస్మెంట్ ను జియో ట్యాగింగ్ అప్లోడ్ చేయాల్సి ఉంటుంది.

మిగతా 7లో..

# 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ..



- మూసీకి ఎందుకు నిధులివ్వలేదో కిషన్‌రెడ్డి చెప్పాలి
- నగరానికి వస్తున్న అమిత్ షాను కలుస్తాం
- 2029లో నాలుగు నియోజకవర్గాలుగా శేరిలింగంపల్లి

## గచ్చిబౌలిలో పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గుజరాత్‌కు సబర్మతి, ఢిల్లీకి యమున, ఉత్తరప్రదేశ్‌కు గంగాను ఇచ్చిన ప్రధాని మోడీ హైదరాబాద్‌కు ఏమిచ్చారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు కేంద్రం ఎందుకు నిధులివ్వడం లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌కు ఢిల్లీ, చెన్నై, బెంగళూరు, ముంబయితో పోటీ కాదని న్యూయర్క్, టోక్యో, సింగపూర్‌లతో పోటీ అని తెలిపారు. డిసెంబర్ 9లోపు తెలంగాణ విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తామని ప్రకటించారు. రాజకీయ ముసుగులో ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకునే వారిని క్షమించబోమన్నారు. మూడు లేయర్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని విభజించాలని అనుకున్నామనీ, వంద రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయని తెలిపారు. స్ట్రాటజిక్ రోడ్డు డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద రూ.182.72 కోట్లతో రంగారెడ్డి జిల్లా కొండాపూర్ నుంచి ఔటర్ రింగు రోడ్డు వరకు 1.2 కిలోమీటర్ల పొడవు, 24మీటర్ల వెడల్పుతో నిర్మించిన ఆరు లైన్ల ఫ్లైఓవర్‌ను (పీజేఆర్ ఫ్లైఓవర్) శనివారం సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే వందేండ్ల నగర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. రోడ్ల వెడల్పు, అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్లు నిర్మించబోతున్నామని తెలిపారు. డీజిల్ బస్సులతో హైదరాబాద్‌లో కాలుష్యం పెరుగుతోందనీ,

మిగతా 7లో..

# మహా అద్భుతం.. మన భారతం

- మ్యాప్‌లో చూసిన దానికన్నా చాలా పెద్దగా ఉన్నది భూమిపై సరిహద్దులు లేవు..రాష్ట్రాలు లేవు.. దేశాలు లేవు వసుధైక కుటుంబమే కనిపిస్తున్నది
- అంతర్జాతీయ అంతరిక్షం కేంద్రం నుంచి భారతవ్యోమగామి శుభాంశు శుక్లా ప్రధాని మోడీతో లైవ్‌లో సంభాషణ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




అంతరిక్షం నుంచి తనకు భారతదేశం అత్యద్భుతంగా కన్పిస్తోందని , ఏ దిక్కుకేగినా భారతీయతా ఖ్యాతి ఎనలేనిదన్పిస్తోందని గ్రూప్ క్యాప్టెన్ శుభాంశు శుక్లా తెలిపారు. ఇతర వ్యోమగాములతో కలిసి ఇప్పుడు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో ఉన్న శుక్లా శనివారం భారత ప్రధాని నరేంద్ర మోడీతో ప్రత్యేక ఇంటర్నెట్ అనుసంధాన ప్రక్రియ ద్వారా మాట్లాడారు. ఐఎస్ఎస్‌కు చేరిన తొలి భారతీయుడుగా శుక్లా గుర్తింపు పొందారు. భూగోళ పటంతో పోలిస్తే తనకు భారత్ అతి పెద్దదిగా కన్పిస్తోందని శుభాంశు చెప్పారు. తను ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉన్నానని, జీవితంలో ఇది తనకు ఓ అపూర్వ అనుభవం అని శుక్లా తెలిపారు. భారతీయుల తరపున ఈ అత్యద్భుత అంతరిక్ష

# రా చీఫ్‌గా పరాగ్‌జైన్

### ఆపరేషన్ సిందూర్‌లో కీలక పాత్ర పోషించిన పంజాబ్ కేడర్ ఐపిఎస్ అధికారి




న్యూఢిల్లీ: భారత విదేశీ గూఢచార సంస్థ రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ (ఆర్ఎడబ్లు) తదుపరి చీఫ్‌గా పంజాబ్ క్యాడర్ ఐపీఎస్ అధికారి పరాగ్‌జైన్ నియమితులయ్యారు. 1989 పంజాబ్ కేడర్‌కు చెందిన ఆయన జులై 1న ఈ బాధ్యతలు చేపట్టనున్నారు. రెండేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ప్రస్తుత రా చీఫ్ రవిసిన్హా పదవీ కాలం జూన్ 30న ముగియనుండడంతో తదుపరి అధిపతిగా పరాగ్ జైన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు కేంద్ర నియామకాల కేబినెట్ కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. నిఘా విభాగంలో సూపర్ డిటెక్టివ్‌గా పేరున్న పరాగ్‌జైన్ ఎన్నో కీలక ఆపరేషన్లకు నేతృత్వం వహించారు. ఇటీవల భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లోనూ కీలకంగా వ్యవహరించినట్టు సమాచారం. పీవోకేతోపాటు పాకిస్థాన్‌లో అనేక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసేందుకు కొన్ని నిమిషాలే పట్టినప్పటికీ ఈ కచ్చితమైన లక్ష్యాలను సాధించేందుకు మన నిఘా విభాగం కొన్నేళ్ల పాటు గ్రౌండ్ వర్క్ చేసింది. ఇందులో జైన్ ప్రముఖ పాత్ర వహించినట్టు తెలిసింది. 2021లో పంజాబ్‌లో డీజీపీ ర్యాంక్ పొందిన జైన్, డిప్యుటేషన్‌పై కేంద్ర సర్వీసుల్లోకి వచ్చారు.

# సాంకేతికంగా జూరాల భద్రం

### నాలుగు గేట్లలో రోప్‌వే సమస్య

### గత ప్రభుత్వంలో నిర్వహణలేని ప్రాజెక్టులు

### నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



జూరాల ప్రాజెక్టు సాంకేతికంగా పూర్తి భద్రంగా ఉందనీ, ప్రతి నీటిపారుదల ప్రాజెక్టునూ పూర్తి సామర్థ్యంతో వినియోగించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నదని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్టు గేట్ల వద్ద రోప్‌వే సమస్య ఏర్పడిన నేపథ్యంలో శనివారం పశుసంవర్ధక, యు వజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు, ర్యాలంపాడు రిజ ర్వాయర్ ను ఉత్తమ్ సందర్శించారు. జూరాల గేట్ల వద్ద ఏర్పడిన సమస్యలను పరిశీలించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జూరాల ప్రాజెక్టు 62 గేట్లలో 58 గేట్లు నిర్విరామంగా పని చేస్తున్నాయనీ, తాత్కాలికంగా నాలుగు గేట్లకు రోప్‌వే సమస్య తలెత్తినప్పటికీ, దాని వల్ల ఎలాంటి ప్రమాదమూ లేదని తెలిపారు. గతంలో ఎన్నో భారీ వరదలను జూరాల డ్యామ్ ఎదుర్కొందని, ఇప్పుడు ప్రభుత్వం పూర్తి భద్రతా చర్యలు తీసుకుంటోందని అన్నారు. దశాబ్ద కాలంలో రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ప్రస్తుతం పాత తప్పిదాలను సరిచేసే దిశగా చర్యలు చేపట్టినట్టు చెప్పారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## అథ్లెటిక్స్‌లో రాష్ట్రస్థాయికి కె.టి.ఎస్ విద్యార్థి సెలెక్ట్




### అభినందించిన పాఠశాల యాజమాన్యం..

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

కామారెడ్డి జిల్లాలోని ఇందిరా గాంధీ స్టేడియం లో శనివారం నిర్వహించిన అథ్లెటిక్స్ సెలక్షన్లు గాంధారి మండల కేంద్రానికి చెందిన కే టి ఎస్ స్కూల్ విద్యార్థి మంజ కృష్ణమూర్తి (ఆరవ తరగతి) అథ్లెటిక్స్ 60 మీటర్ల విభాగంలో రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయ్యాడు. అదేవిధంగా ప్రకాష్ తొమ్మిదో తరగతి విద్యార్థి జిల్లా స్థాయి మూడవ బహుమతి పొందడం జరిగింది. రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయిన విద్యార్థికి ప్రిన్సిపాల్ పరుశురాం,పాఠశాల డైరెక్టర్లు సూరత్ రామ్, హరి సింగ్, విజయ్, పిఇటిలు సురేందర్, అనిల్ ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఇతను జూలై 6న వరంగల్ లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో పాల్గొననున్నాడని పాఠశాల యాజమాన్యం తెలిపారు.

# పీడిత ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది సిపిఐ

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని




పీడిత ప్రజల పక్షాన నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జితేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చింతకాని మండల మహాసభ శనివారం రామకృష్ణాపురం గ్రామంలో పెరిక ప్రభాకర్ నగర్ నందు మార్గం శ్రీను గోగుల ఆదినారాయణ అధ్యక్షత న జరిగింది. మహాసభకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితిసభ్యులు జముల జితేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలకు సిద్ధం కావాలని బడుగు బలహీన వర్గాల విడుత ప్రజల పక్షాన నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ అన్నారు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్ముతుందని దేశ ప్రజల పట్ల మోడీ ప్రభుత్వానికి ఏమాత్రం చెత్తసిద్ధి లేదని ధరలు పెరిగిపోయి సామాన్యుడు బతకలేని పరిస్థితి ఏర్పడుతుంటే యుద్ధం పేరుతో దేశాన్ని మతం పేరుతో దేశ ప్రజలను విచ్ఛిన్నం చేసి కులాలు, మతాలుగా విభజించి దేశాన్ని చేస్తుందని ఆయన విమర్శించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతుల పట్ల వ్యవసాయ కూలీల పట్ల మోడీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించి ఉపాధి హామీ పథకాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు అరికట్టలేని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అధిపతులకు లక్షల కోట్లు ఖర్చు పెడుతుందని లక్షల కోట్లు బ్యాంకు రుణాలు రద్దు చేస్తుందని ఆయన విమర్శించారు. రానున్న కాలంలో మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గాన్ని కోరారు.అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అద్యక్షుడుగా వేముల జానకిరాములు ,కార్యదర్శి గా గోగుల ఆదినారాయణ తో పాటు 19 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మహాసభ ప్రారంభ సూచికగా పగిడిపల్లి ఏసు పతాకావిష్కరణ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట సమితి సభ్యులు కొండ పర్తి గోవిందరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్ర బాబు, జిల్లా సమితి సభ్యులు పావులూరి మల్లిఖార్జున రావు, పగిడి పల్లి ఏసు, కూచిపూడి రవి,రాసాల మోహన్ రావు, దూసరి శ్రీరాములు, పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాల రావు, సహాయ కార్యదర్శులు అబ్బూరి మహేష్,మార్గం శ్రీను ,మాజీ ఎంపిపి కన్నెబొఇన విజయమ్మ ,రైతు సంఘం మండల అధ్య క్షులు దొబ్బల వెంగలరావు,కార్యదర్శి పదిమెల వెంకట నరసయ్య,గ్రామ కార్యదర్శి పగిడిపల్లి రమేష్ పాల్గొన్నారు.

## నాగులవంచలో అమరవీరుల సంస్మరణ సభ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



అనగాని ఎల్లయ్య మూడవ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రాత్రి నాగులవంచ గ్రామంలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు .ఈ సందర్భంగా గ్రామంలో భారీ ప్రదర్శన జరిగింది ఎల్లయ్య విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం, గడీ వద్ద జరిగిన సభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడారు. మోడీకి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కి ఉన్న స్నేహం వలన ఆ దేశం నుండి దిగుమతయే ఉత్పత్తులపై సుంకం తగ్గించారని దీనివలన మన రైతులు పండించే ఉత్పత్తులపై ప్రభావం పడి మన రైతుల పంటలకు ధరలు తగ్గుతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు పథకాలలో ఉచిత బస్సు తప్ప మరో పథకం అమలు కావట్లేదు అన్నారు .ఎన్నికల ముందు వేసిన రైతు భరోసాతో ప్రజలు మోసపోతే మరో మూడేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించాలని పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలను రద్దుచేసి అధికారుల ద్వారా నిజమైన ఇల్లులేని పేదలకు అర్హులకు ఇండ్లు కేటాయించాలని అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు సామినేని రామారావు మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తితో పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం ను గెలిపించాలన్నారు. సభకు ముందు అమరులు రౌతు జగన్నాథం, అనగాని దుర్గారావు, అనగాని ఎల్లయ్యల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మండల కార్యదర్శి రాచబట్టి రాము సిపిఎం సీనియర్ నాయకులు మునుకుంట్ల సుబ్బారావు,తోటకూర వెంకట నరసయ్య , ఆలస్యం రవి, గ్రామ శాఖ కార్యదర్శులు రౌతుఅప్పారావు, కందరబోయిన కొండలరావు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కుటుంబ సమేతంగా కలిసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కూతురు తోట జసింత ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లండన్స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ (ఎల్ ఎస్ ఇ) లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన సందర్భంగాశనివారం నాడు తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కుటుంబ సమేతంగా మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తోట జసింతను అభినందించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు కుటుంబ సభ్యులు,పాల్గొన్నారు.

## బారాస పార్టీ ప్రమాదబీమా చెక్కు బాధిత కుటుంబ సభ్యులకు అందజేత...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బారాస పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, బారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు లు కార్యకర్తల కోరకు (ఎల్ఐసి ) ప్రమాదబీమా పాలసీ కట్టడంతోప్రమాదంలోమరణించిన వర్ని మండలం జాకోరా గ్రామంలో బారాస కార్యకర్త కుటుంబానికి 2,లక్షల ప్రమాద బీమా చెక్కును ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బారాస పార్టీ బాద్యులు మాజీ మంత్రి బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి అదేశాల మేరకు శనివారం నాడు వారి కుటుంబ సభ్యులకు చెక్కును అందించడం జరిగింది. ,పార్టీ ఎల్లప్పుడూ మీ కుటుంబానికి అండగా ఉంటుంది అని ధైర్యాన్ని కల్పించిన అనంతరం కీ.శే ఏందుగుల దత్తు బార్య ఏందుగుల లక్ష్మికి చెక్కు అందజేసిన బారాస పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం.కె. ముజిబొద్దీన్ .ఈ కార్యక్తమంలో బాన్సువాడ మునిసిపల్ వైస్ చైర్మన్ జుబేర్,వర్ని మాజీ కో ఆప్షన్ సభ్యులు ఏజాజ్, కామారెడ్డి మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు హఫీజ్ బెగ్. గెరిగంటి లక్ష్మినారాయణ, జాకోరా గ్రామ అధ్యక్షులు గైనిలక్మన్,నాయకులు ఆసిఫ్, జీషన్, ఫహీమ్, ఆనంద్ గౌడ్, ప్రవీణ్ యాదవ్, ఉస్మాన్, మధు, మహేందర్రెడ్డి, సాయితేజ, సతీష్, సంతోష్, జాకోరా గ్రామ బారాస నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఆశా కార్యకర్తల సమ్మె నోటీస్ అందజేత...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం మోసరా మండల కేంద్రంలో కార్మిక సంఘాల తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొంటామని ఆశా కార్యకర్తలు శనివారం మోస్రా పిహెచ్సిలో సిఐటియు ఆధ్వర్యంలో సూపర్వైజర్ సాయమ్మకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆశ యూనియన్జిల్లాఉపాధ్యక్షురాలు స్వప్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తల ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం 26,000 చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, సిఐటియు నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/గాంధారి



ఇన్స్ ఫైర్ సొసైటి ఫర్ రూరల్ డెవలప్ మెంట్ (ఐ.ఎస్.ఆర్.డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలోని సదాశివనగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో శనివారం నాడు మహిళా సాధికారత అనే అంశంపై ఒక కార్యశాల నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంస్థ అధ్యక్షురాలు సోలంకి రవళి మాట్లాడుతూ,..."యత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్ర దేవత" అనే నానుడిని గుర్తుచేశారు. ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో, అక్కడ దేవతలు నివసిస్తారని ఆమె అన్నారు. మహిళ ప్రకృతి స్వరూపమని, మహిళ లేకుంటే జననం లేదని, సృష్టికి మూలం మహిళ అని ఉద్ఘాటించారు. మహిళలు కలలు కనడమే కాకుండా, వాటిని సాకారం చేసుకున్నప్పుడే నిజమైన సాధికారత సాధ్యమవుతుందని తెలిపారు. నేటి మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ, సాధించలేనిది ఏదీ లేదని నిరూపిస్తున్నారని కొనియాడారు. సమాజంలో సమన్వయం సాధించే శక్తి మహిళకు ఉన్న గొప్ప వరమని, వారి కోసం ఉన్న చట్టాలను, న్యాయ హక్కులను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సమాజం వారి అడుగులకు సంకెళ్లు వేయకుండా, ఆకాశమంత ఆశలను అందుకోవడానికి స్వేచ్ఛను ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు.పాఠశాల ప్రిన్సిపాల్ రాజారెడ్డి మాట్లాడుతూ.. తరాలు మారినా, యుగాలు మారినా మహిళ గొప్పదనం శాశ్వతమని అన్నారు. తల్లిని మించిన ప్రేమ ఈ సృష్టిలో లేదని, ఒక పురుషుడికి ప్రపంచాన్ని పరిచయం చేసేది స్త్రీ అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు, ఒకేషనల్ అధ్యాపకులు అనిత, వీణ దేవి, లక్ష్మి, సురేందర్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారం కై ఉద్యమిద్దాం...

### ఏఐఎస్బి రాష్ట్ర నాయకులు జవారే రాహుల్, జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

ఉమ్మడి జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమించాలని ఏఐఎస్బి రాష్ట్ర నాయకులు జవారే రాహుల్ జిల్లా అధ్యక్షుడు బైరాపూర్ రవీందర్ గౌడ్ శనివారం నాడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగాఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర నాయకులు జవారే రాహుల్ , జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నేటికి రెండు వరాలు గడుస్తున్న తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజే ఇవ్వవలసిన పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్,బట్టలుపూర్తిస్థాయిలో ఇవ్వలేక పోయారన్నారు. పాఠశాలల్లో కళాశాలలో మరుగుదొడ్లు టాయిలెట్లు, మంచినీటి వసతి, ఫ్యాన్లు, ట్యూబ్ లు, ఫర్నిచర్సదుపాయాలు కల్పించలేకపోయారుఅన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యా ప్రారంభిస్తున్నాం అని ప్రకటించిన ముఖ్యమంత్రి మాటలు కేవలం నీటి మీది రాతలు గానే మిగిలాయి తప్ప ఆచరణకు నోచుకోలేకపోతున్నాయన్నారు. పూర్తిస్థాయిలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసి మెరుగైన విద్యను అందించవలసిన పాలకులు ప్రభుత్వ విద్యను నీరుగార్చుతున్నారన్నారు. ఒకవైపు ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నీరుగార్చుతూ, మరోపక్క ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను పెంచి పోషిస్తున్నారన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఇష్టారాజ్యంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారమయం చేసి, వ్యాపారం చేస్తున్న విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకుండా వారికి వత్తాసు పలుకుతు న్నార న్నారు. ప్రైవేట్, కార్పొరేట్పాఠశాలలో, కళాశాలలో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకపోయినా, అర్హత కలిగిన ఉపాధ్యాయులు లెక్చరర్లు లేకపోయినా కనీసం వారి విద్యా అర్హతలు కూడా విద్యాధికారులు తెలుసుకోకుండా ప్రైవేట్ విద్యా వ్యాపారానికి రెడ్ కార్పెట్వేసిసహకరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో విద్య అంగడి సరుకుగా మారిందన్నారు. సేవా దృక్పథంతో ఉండవలసిన విద్య నేడు వ్యాపార దృక్పథంతో కొనసాగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలలో ఇష్టారాజ్యంగా టై, బెల్టు, షూస్, డ్రెస్, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అనీ, అడ్మిషన్ ఫీజులని, డొనేషన్స్ ఫీజులు అనీ, ట్యూషన్ ఫీజులని, బస్ ఫీజులు అనీ, స్లిప్ టెస్ట్ ఫీజులు అని, టెస్టులకు పేపర్ ఖర్చులు అని, కర్ క్యూలం ఫీజలు అనీ, ఆటవస్తువులకని, ఫుడ్ ఫీజ్ అని, బెడ్ ఫీజ్ అని ఇలా ఒకటేమిటి ఎన్నో రకాల ఫీజుల పేర్లు చెప్పి పిల్లల తల్లిదండ్రులను మానసికంగా వేధిస్తూ ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారన్నారు. పిల్లల ఫీజులు చెల్లించుకోవడం కోసం భూములు, ఆస్తులు అమ్ముకొని, ఫైనాన్సుల్లో అప్పులు తీసుకొని చెల్లిస్తున్నారన్నారు. ఈ విధంగా పిల్లల తల్లిదండ్రులను అప్పుల పాలు చేస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యజమాన్యాలు. ఇవన్నీ తెలిసిన విద్యాధికారులు, ప్రభుత్వం చోద్యం చూస్తూ ఉంది అన్నారు.అంతేకాకుండా ప్రైవేట్ రంగంలో కార్పొరేట్ రంగంలో విద్యను సెక్షన్ల వారిగా, స్పార్క్ బ్యాచిలని, స్పెషల్ బ్యాచిలని ఇలా విభజించి బోధన చేస్తున్నారు. ఇప్పటికే విద్య మొత్తం పేద, మధ్యతరగతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలకు అందని ద్రాక్షగా మారిందన్నారు. కాబట్టి అందరికీ విద్య అందాలంటే పోరాటం ఒకటే మార్గమని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రమేష్,విప్లవ కుమార్,శశికాంత్,కిరణ్, సాయినాథ్, తదితరులు, పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
29-06-2025
3

# వ్యవసాయ రంగానికి ఇందూర్ కేంద్రబిందువు కాబోతుంది

## అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం సందర్బంగా బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో అర్బన్ శాసనసభ్యుడు ధన్ పాల్ సూర్య నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లా డుతు ఇందూర్ పసుపు రైతుల దశబ్దల చిరకాల కోరిక పసుపు బోర్డును పట్టువదలని విక్రమార్కుడిల ఎంపీ ధర్మపురి అరవింద్ సాధించడం జరిగిందన్నారు. ఎంపీగా గెలిపిస్తే పసుపు బోర్డు తెస్తా అని బాండ్ రాసిస్తే ప్రతిపక్షాలు అవహేళన చేసాయని కానీ ధర్మపురి అరవింద్ పసుపు బోర్డు సాధించడమే కాకుండా ఈ జిల్లా రైతు బిడ్డను చైర్మన్ చేసిన ఘనత మన ఎంపీకి దక్కుతుందన్నారు. పసుపు బోర్డు కేంద్రం ప్రకటించడం ఈ జిల్లా రైతు బిడ్డను చైర్మన్ చేయడం ఓర్వలేని ప్రతిపక్షాలు విషం చిమ్ముతూనే ఉన్నాయని అన్నారు. ఇందూర్ కేంద్రంగా ఏర్పాటు చేసే పసుపు బోర్డు కార్యాలయం కారణంగా ఇందూర్ వ్యవసాయ రంగానికి కేంద్ర బిందువుగా మారుతుందని అన్నారు. పసుపు బోర్డు ప్రకటించాక కార్యాలయం లేదని ప్రతిపక్షాలు అవహేళన చేసాయని ప్రతిపక్షాల కళ్ళు చేదిరిపోయేల కేంద్ర హెూంశాఖ మంత్రి, రాజకీయ చాణిక్యులు పసుపుబోర్డ్ ఇందూర్ కు రావడంలో కీలక పాత్ర పోషించిన అమిత్ షా చేతుల మీదుగా ఈ నెల 29 ఆదివారం జిల్లా కేంద్రంలో పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు మహా సమ్మేళన కార్యక్రమం భారీ బహిరంగ సభ లో ఇందూర్ జిల్లా ప్రజలందరు ముఖ్యంగా రైతు సంక్షేమన్ని కోరుకునే ప్రతి ఒక్కరు సభలో పెద్దఎత్తున పాల్గొన్ని విజయవంతం చేయ గలరని కోరారు.

## రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న

# రైతులకు మొఖా పంచనామా..



## తహసీల్దార్ రేణుక చౌహన్

టైమ్స్ ఆఫ్ వార్త –గాంధారి

గాంధారి మండలంలోని నాగ్లూర్, మేడిపల్లి, ముధోలి గ్రామాలలో శని వారం రోజు గత నెలలో భూభారతి రెవిన్యూ సదస్సులో దరఖాస్తు చేసు కున్న విచారణలో భాగంగా రైతులకు ఫీల్డ్ కి వెళ్లి మొఖా పరిశీలన చేసి పంచనామా నిర్వహించినట్లు తహసి ల్దార్ రేణుక చౌహన్ తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ. క్షేత్ర స్థాయిలో పలు రకాల డి ఎస్ పెండింగ్, మిస్సింగ్ సర్వే నంబర్,పి ఓ టి,ఫ్రెష్ అసైన్మెంట్ సక్సెషన్ మొత్తం పరిశీలించి మొఖా పంచనామా నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. షెడ్యూల్ ప్రకారం మండలంలోని అన్ని గ్రామాలలో దరఖాస్తు చేసుకున్న రైతులు అందులో సమస్య ఉంటే ఫీల్డ్ కి వెళ్లి మొఖా పరిశీలన చేసి జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్య క్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రదీప్,ఫారెస్ట్ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

# జిల్లాలో నెలకొన్న ప్రభుత్వ పాఠశాలల కళాశాల సమస్యలు పరిష్కరించాలి

## ఏ ఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకుల డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పైన రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం నాయక్ విలేకరుల సమావేశం శనివారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లాలో నెలకొన్న ప్రభుత్వ పాఠశాల కళాశాలల సమస్యలు పరిష్కరించాలని,ప్రైవేటు విద్యాసంస్థలు గుర్తింపు లేకుండా జిల్లాలో కొనసాగు తున్నాయని, నారాయణ.శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షలాది ఫీజులు వసూలు చేస్తున్నారని, ఇప్పటికి రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించిన పాపం లేదని, సంక్షేమ హాస్టల్లో గురుకులాల్లో వార్డెన్ పోస్టులు ఖాళీగా ఉన్నటు వంటి ప్రభుత్వం వెంటనే నియమించాలని ,సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ పాఠశా లను పట్టించుకోకుండా కార్పొరేట్ విద్యాసంస్థలు నారాయణ చైతన్య ఇతర విద్య సంస్థలు విచ్చలవిడిగా కామారెడ్డి బాన్సువాడ ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రాల్లో ఎలాంటి అనుమతి లేని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు కొనసాగుతున్నాయని వాటిపైన ప్రభుత్వము డిఈఓ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి. శివ ప్రసాద్,జిల్లా నాయకులుఎల్. సంపత్, తదితరులు, పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే మహిళా సాధికారిత సాధ్యం

టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్

మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే మహిళా సాధికారిత సాధ్యమని అన్నారు. ఇన్స్ ఫైర్ సొసైటి ఫర్ రూరల్ డెవలప్ మెంట్ (ఐ.ఎస్.ఆర్.డి)స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాల సదాశివనగర్ లో మహిళా సాధికారత అంశంపై శనివారం కార్యశాల నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు సోలంకి రవళి మాట్లాడుతూ..యాత్రనార్యంతు పూజ్యతీర మంతే తత్ర దేవత ఎక్కడ అయితే మహిళలు గౌరవింపడతారో, పూజింపబడతారో అక్కడ దేవతలు నివాసం ఉంటారు అని మహిళా అంటే ప్రకృతి మహిళా లేకుంటే జననం లేదు, మహిళ తను సృష్టికి మూలం. మహిళ జీవితం లో ఏం సాధించాలి అని కల కనడమే కాకుం డా ఆ కలను సాకారం చేసుకోవడమే మహిళ సాధికారత మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే మహిళ సాధికారత అనేది సాధ్యం అవుతుంది. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు వారు సాధించలేనిది ఏమి లేదని నిరూపిస్తున్నారు, సృష్టికి మూలం అమ్మ ,అమ్మ లేనిదే ఏది లేదు మహిళ అంటేనే సహనం, ఓర్పు, ప్రేమ సమాజం లో ప్రతీ ఒక్కరిని సమన్వయం చేయగలిగే శక్తి మహిళకు మాత్రమే ఉన్న గొప్ప వరం, నింగి నుండి నేల వరకు ప్రతి ఒక రంగం లో మహిళ నేడు రాణిస్తుంది. మహిళల కోసం చాలా చట్టాలు, న్యాయా హక్కులు ఉన్నాయి వాటిని సరైన దారిలో ఉపయోగించుకుంటూ మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఆడ, మగ అనే తేడాలు లేకుండా ప్రతీ ఒక్కరిని సమనంగా చూడాలి వారికి సమాన స్వేచ్ఛ ను కల్పించాలి ఆకాశమంత ఆశలు అందుకోవడానికి వారికి రెక్కలు ఇవ్వండి సమాజం కట్టుబాట్లు అంటూ వారి అడుగులకు సంకెళ్ళు వేయకండి. మగ పిల్లలకు ఆడవారిని గౌరవించండి అని చెప్పడమే కాకుండా గౌరవించని వారికి గట్టిగా బుద్ది చెప్పేలా చెయ్యండి. ఆడవారికి ఉద్ధరించడానికి గొప్ప గొప్ప పనులు ఏం చెయ్యాల్సిన అవసరం లేదు వారిని స్వేచ్ఛగా బ్రతకనిస్తే చాలు రాబోయే తరాలకు కావలసిన విజ్ఞానము తన బిడ్డ రూపం లో ఇముడ్చుకున్న సృష్టి కర్త అమ్మ అని వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజారెడ్డి మాట్లాడుతూ తరాలు మారినా యుగాలు మారిన మహిళ గొప్పదనం మహిళదే ,అది మహిళలు మాత్రమే సాధ్యం తల్లిని మించిన ప్రేమ ఈ సృష్టి లోనే లేదు ఆమె ప్రేమ ముందు అన్ని చిన్నవే వారు తల్చుకుంటే చేయలేనిది ఇది లేదు ఒక పురుషుడికి ప్రపంచాన్ని పరిచయం చేసేది ఆమె అని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ నాగరాజు, ఒకేషనల్ అనిత, వీణ దేవి, లక్ష్మి, సురేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణ పై చిన్న చూపు తగదు

## మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బోయిన్పల్లి రేఖ

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



మండల పరిధిలోని అడివేముల ఆమె నివాసంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ బోయిన్పల్లి రేఖ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ రైల్వే నిధుల మంజూరులో కేంద్రం సవతి ప్రేమను ప్రదర్శిస్తుందని ఆమె ఆరోపించారు. ఈ నెల 22న రాష్ట్ర ప్రభుత్వం 1959 కోట్ల విలువైన హైదరాబాద్ మెట్రో రెండవ దశ డిపిఆర్ ను కేంద్రానికి పంపించిన దానిని పట్టించుకోలేదని తెలిపారు. అదే సమయంలో ఇతర రాష్ట్రాలకు రైల్వే నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంపై కేంద్రం పక్షపాత వైఖరిని అవలంబిస్తుందని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను అభివృద్ధి విషయంలో పక్కన పెడుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి స్వయంగా కేంద్ర పెద్దలను కలిసి నిధులు మంజూరు చేయాలని కోరిన ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికైనా రాష్ట్రంపై కుండా నిధులను మంజూరు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ఎస్యుఐ యువజన సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాన్సువాడ నుంచి రామప్పకు టూర్ ప్యాకేజీ..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

ప్రయాణికులకు ఆర్టీసీ సువర్ణ అవకాశాన్ని కల్పించింది. కుటుంబ సభ్యులు ఏదైనా పుణ్యక్షేత్రాలకు వెళ్ళవలసి వస్తే ప్రైవేటు బస్సులు, బస్సు ట్రావెల్స్ ఏజెన్సీ లతో మాట్లాడుకొని వాహనాలు బుక్ చేసుకుంటారు. అయితే ఈ ట్రిప్పులకు ఖర్చు కూడా భారీగానే ఉంటుంది. ఇలాంటి వారి కోసం ఆర్టీసీ యాజమాన్యం వెసులుబాటు కల్పించింది. పుణ్యక్షేత్రాలకు, విహార యాత్రలకు వెళ్లాలనుకునే వారి కోసం ప్రత్యేకంగా టూర్ ప్యాకేజీలను ప్రకటిస్తుంది. భద్రకాళి అమ్మవారి దర్శనం..బాన్సువాడ నుంచి వరంగల్ జిల్లాలోని రామప్ప లక్నవరం భద్రకాళి గుడి ప్యాకేజీ టూర్ ఈనెల 6న డీలక్స్ బస్సు బయలుదేరుతున్నట్లు డిపో మేనేజర్ సరిత దేవి తెలిపారు. ఉదయం 6 గంటలకు బయలుదేరి పాలంపేటలోని రామప్ప శివుని రామలింగేశ్వరుని దర్శనం తర్వాత లక్నవరం సస్పెన్షన్ బ్రిడ్జ్ , లేక్ వ్యూ తర్వాత భద్రకాళి అమ్మవారి దర్శనం చేసుకొని రాత్రి 11 గంటలకు చేరుకుంటుందని తెలిపారు టికెట్ ధర పెద్దలకు 1500... పిల్లలకు 750 రూపాయలు. ఆన్లైన్లో బుక్ చేసుకోవాలని సూచించారు. బాన్స్వాడ లక్నవరం అనే రూట్ లో బుకింగ్ చేసుకోవచ్చన్నారు లేదా టికెట్ బుకింగ్ కోసం కలవరాల గోపికృష్ణ గౌడ్ 9063 4084 నంబర్ను సంప్రదించాలని డిఎం పేర్కొన్నారు. ఇటీవల బాన్సువాడ నుంచి యాదగిరిగుట్టకు. ఇటీవలే బాన్సువాడ నుంచి యాదగిరిగుట్ట, స్వర్ణగిరికి డీలక్స్ బస్సు ప్యాకేజీ టూర్ ను విజయవంతం చేశారు. ఈనెల 27న డీలక్స్ బస్సు ప్రయాణికులను తీసుకెళ్లింది. టూర్ ప్యాకేజీలు కూడా అందుబాటులో ఉండడంతో ప్రయాణికులు ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు.




# ముమ్మరంగా పారిశుధ్య పనులు..

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీలో పారిశుధ్య పనులు ముమ్మరంగా జరుగు తున్నాయి. కాలవలలో పేరుకుపోయిన చెత్తాచెదారని తొలగించడంతో పాటు డ్రైనేజీలను శుభ్ర పరుచుచున్నారు. గ్రామ కార్యదర్శి బి చిరంజీవి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు .

# సి మ్స్ ఓలం ప్యాడ్ ప్రతిభ పోటీలో జాతీయస్థాయిలో మూడో ర్యాంకు

## సాధించిన బాన్సువాడ వాసవి హై స్కూల్ విద్యార్థి కే శ్రీపాద వల్లభ..




టైమ్స్ ఆఫ్ వార్త– బాన్సువాడ

సీ మ్స్ ఓ లం ప్యాడ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు మండలం, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో సబ్జెక్టుల వారిగా విద్యార్థులకు ప్రతిభ పోటీలు నిర్వహించి అవార్డు ప్రధానం చేయడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. అందులో భాగంగా బాన్సువాడ డివిజన్ కేంద్రం లోని వాసవి హై స్కూల్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న కే. శ్రీపాద వల్లభ అనే విద్యార్థికి శనివారం నాడు సి మ్స్ ఓలం ప్యాడ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అవార్డు ఫంక్షన్ నిర్వహించడం జరిగింది. ఈ అవార్డు ఫంక్షన్లో జాతీయ స్థాయిలో మూడో ర్యాంకు సాధించిన కె. శ్రీపాద వల్లభ అనే విద్యార్థిని అభినందిస్తూ అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రతినిధి మోట మర్రి నాగరాజు గుప్త తో పాటుపాఠశాలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థుల, తల్లిదండ్రులు, సహచర విద్యార్థి బృందం ప్రతినిధులు, హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఎత్తుకు ఎదిగి, ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు.

# నేడే తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఒకరోజు శాంతియుత దీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వం ఉద్యమకారుల ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనీ ఆదివారం నాడు ఒక రోజు 33 జిల్లాల లో మండల కేంద్రాలలో శాంతి యుత దీక్ష ఉ:10.00 నుండి సా:5:00 గంటల వరకు తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పోరాటాలు చేసిన ఉ ద్యమనాయకులు అందరు పాల్గొని ఉ ద్యమకారులను ప్రభుత్వం గుర్తించి నిజమైన 250 గజాల ఇంటి స్థలం, నెల వారి పెన్క్షన్ , ఉచిత బస్సు పాస్, హెల్త కార్డులు, సంక్షేమబోర్డ్, ప్రభుత్వం కల్పించే వాటిలో 20% రిజర్వేషన్ కొరకు మన ఆశయాల హక్కుల కొరకు ఏకాతటిగాఉండిసాధించు కుందాం. నేటి ఒక రోజు దీక్షలో అందరు సమయ పాలన పాటించి మన ఐక్యతను చాటి విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు. ఉడుత గంగాధర్ గుప్త శనివారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కోదండరాం పాదయాత్రలకు వెలుతున్న ఆదర్శ రైతులు



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండలం నుండి ఆదర్శ రైతులు గత పాలకుల నిర్లక్ష్యంతో గెంటివేసిన కారణంగా తెలంగాణ రైతు ప్రభుత్వంలో మాకు న్యాయం చేయాలని చండూరుకు వెళుతున్న ఆదర్శ రైతులు,ఆదర్శ రైతు యాకయ్య పత్రిక సమావేశంలో మాట్లాడుతూ మాకు పది సంవత్సరాలు దాటినప్పటికీ మేము రైతులకు ఎన్నో సేవలు అందించిన మాకు కేసీఆర్ ప్రభుత్వం తీసివేయడం కారణంగా ఈరోజు చండూరులో పాదయాత్ర కోదండరాం సార్ జరుగుతున్న పాదయాత్రలో మేము సైతం అంటూ తుంగతుర్తి నుంచి తరలి వెళ్తున్నామని మా హక్కుల కోసం మాకు రైతులతో ఉన్న అనుబంధం విడదీయరానిదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల ఆదర్శ రైతులు అధ్యక్షులు భువనగిరి శ్వేత, ఉపాధ్యక్షులు కొండ సుధాకర్,పలువురు ఆదర్శ రైతులు శేఖర్, బద్రి,ప్రసాద్ సోమయ్య, శ్రీరంగం,సోమన్న,పలువురు ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

# నూతన కమిషనర్గా జాదవ్ కృష్ణ..



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ నూతన మున్సిపల్ కమిషనర్గా శనివారం పదవి బాధ్యతలు స్వీకరించిన జాదవ్ కృష్ణ. బోధన్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన వెంకటనారాయణ రంగారెడ్డి మున్సిపల్ కి ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ నుండి బోధన్ కి బదిలీపై జాదవ్ కృష్ణ వచ్చారు.

TIMES OF VARTHA (29-06-2025)1234_times of varha main (13-2).qxd 6/29/2025 6:24 AM Page 4

టైమ్స్ ఆఫ్ వార్త
since: 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# "వన మహోత్సవం" లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేయాలి

## కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

### ఇందిరమ్మ ఇళ్లు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఎల్.ఆర్.ఎస్ పై సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



వన మహోత్సవంలో భాగంగా నిర్దేశిత గడువు లోపు లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటేలా సమగ్ర ప్రణాళికతో సమా యత్తం కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. నాటిన మొక్కలు సంరక్షించ బడేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. వన మహోత్సవం లక్ష్య సాధనకు ఆయా శాఖలు సమిష్టిగా కృషి చేయాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ వన మహోత్సవం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలు, ఎల్.ఆర్.ఎస్ అనుమతుల మంజూరు అంశాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వైద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష జరిపారు. గత సంవత్సరం వన మహోత్సవం లో భాగంగా నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. నాటిన వాటిలో ఎన్ని మొక్కలు బ్రతికాయి, ఎన్ని చనిపోయాయి అన్నది పరిశీలించి, చనిపోయిన వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. మొక్కలు నాటిన ప్రతి చోట వివరాలతో కూడిన నేమ్ బోర్డు ఉండాలన్నారు. ప్రస్తుత సీజన్ లో మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారిస్తూ, ఎస్టిమేట్ లు జనరేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొక్కల పంపిణీ కోసం నర్సరీలను సిద్ధం చేస్తూ, వాటిని నాటేందుకు నిర్దేశిత ప్రదేశాలలో గుంతలు తవ్వించాలని అన్నారు. నాటిన ప్రతి మొక్క బ్రతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ లలో మొక్కలు నాటే కార్యక్రమాలలో విద్యార్థులను భాగస్వాములు చేస్తూ, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి అట్టహాసంగా వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. నిర్ణీత గడువు లోపు నూటికి నూరు శాతం మొక్కలు నాటే లక్ష్యం పూర్తి కావాలని అన్నారు. ఫ్రై డే - డ్రై డే ప్రతి చోట అమలయ్యేలా చూడాలి సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలలో భాగంగా పరిసరాల పరిశుభ్రత కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని నివాస ప్రాంతాలు, వ్యాపార వాణిజ్య సముదాయాలలో ఫ్రై డే - డ్రై డే కార్యక్రమం తప్పనిసరిగా అమలయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. దోమల నివారణ కోసం ప్రతి ఆవాసంలో తప్పనిసరిగా ఫాగింగ్ జరిపించాలన్నారు. మురికి నీటి గుంతలలో ఆయిల్ బాల్స్, మంచినీటి వనరులతో కూడిన వాటిలో గంబూషియా చేప పిల్లలను వదలాలని సూచించారు. డెంగ్యూ మలేరియా విష జ్వరాలు వంటివి ప్రబలకుండా ముందస్తుగానే అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడైనా పాజిటివ్ కేసులు నమోదైతే, పరిసర ప్రాంతాలలో తప్పనిసరిగా నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ మేరకు నియంత్రణ చర్యలు చేపట్టారా లేదా అన్నది సూపర్వైజరీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని కలెక్టర్ సూచించారు. రాపిడ్ రెస్పాన్స్ బృందాలు తక్షణమే స్పందించేలా చూడాలన్నారు. కాగా, ప్లాట్ల (ఇంటి స్థలాల) క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన క్రమబద్ధీకరణ పత్రాలు అందించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఈ నెలాఖరు వరకు ఎల్.ఆర్.ఎస్ రాయితీ అమలులో ఉన్నందున, అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుపుతూ లబ్ధిదారులను ప్రోత్సహించాలని అన్నారు. మంజూరీలు పొందిన లబ్ధిదారులందరూ వెంటనే పనులు ప్రారంభించేలా తగిన తోడ్పాటు అందించాలని సూచించారు. వారం రోజులలో ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ అధికారి నివర్తి, డిఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డీసీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# "రక్తదాన శిబిరం"



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జమాల్పూర్ విఠల్ వ్యాస్ మెమోరియల్ సొసైటీ ఆద్వర్యంలో శనివారం దివంగత జర్నలిస్టు విఠల్ వ్యాస్ ఐదవ వర్ధంతి సందర్భంగా నిజామాబాదు రెడ్ క్రాస్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ బొద్దుల రాజేంద్రప్రసాద్, డాక్టర్ దన్పాల్ వినయ్, డాక్టర్ సందీప్ రావ్ హాజరై మాట్లాడుతూ రక్తదానం ఆవశ్యకతను వివరించారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆరోగ్య వంతులైన ప్రతి ఒక్కరూ మూడు నెలలకోసారి రక్తదానం చేయవచ్చని వారు పేర్కొన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్న జమాల్పూర్ విఠల్ వ్యాస్ మెమోరియల్ సొసైటీ నిర్వాహకులను వారు అభినందించారు. ఈ సందర్భంగా 19 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ జమాల్పూర్ రాజశేఖర్, ఆర్ అండ్ బి విశ్రాంత ఈఈ శ్రీమన్నారాయణ, రెడ్ క్రాస్ చైర్మెన్ బుస్స ఆంజనేయులు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి. రాజేష్, జేసిఐ అలుమ్ని వైస్ చైర్మెన్ జిల్కర్ విజయానంద్,నిజామాబాదు ప్రెస్ క్లబ్ కార్యదర్శి బైర శేఖర్, టియూడబ్ల్యూజె ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు చింతల గంగాదాస్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎడ్ల సంజీవ్, అర్వింద్ బాలాజీ, టీయూడబ్ల్యూజె 143 సంఘం జిల్లా పూర్వాధ్యక్షుడు పంచరెడ్డి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి వాగ్మారే సుభాష్, విఠల్ వ్యాస్ మెమోరియల్ సొసైటీ కోశాధికారి, జమాల్పూర్, ఈశ్వర్, ఉపాధ్యక్షులు డాక్టర్ కీర్తి, గోస్కెవార్ సాయిప్రసాద్, అడిశెర్ల మధుసూదన్, మధు, సలహాదారులు ఏఎస్ సాంబయ్య, ఆశ నారాయణ, దయాకర్ గౌడ్, గోవిందరాజు, డాక్టర్ సందీప్, కార్యవర్గ సభ్యులు గౌతం, సంజీవ్, ఆనంద్, సందీప్ రాజా, రాహుల్,జర్నలిస్టులు కర్క రమేశ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో పిడిఎస్‌యు విద్యార్థి సంఘం సర్వే




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ విద్య సంస్థలలో పిడిఎస్యూ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిజామాబాద్ నగరంలో శంకర్ భవన్ హై స్కూల్ లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పి డి ఎస్ యూ నాయకులు నిఖిల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా క్షేత్ర స్థాయిలో విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి సర్వేలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల స్తితి గతులు తెలుసుకోవడానికి సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెరిగిన విద్యారుల సంఖ్యకు అను గుణంగా క్లాస్ రూమ్స్ నిర్మించాలని, నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నగర నాయకులు దుర్గాప్రసాద్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ లో ఘనంగా జగన్నాథ రథయాత్ర...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో రాము ప్రభు అద్వర్యంలో శనివారం జగన్నాథ రథయాత్ర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని హనుమాన్ టెక్డి కాలనీలోని హనుమాన్ ఆలయం నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా టీటీడీ కల్యాణ మండపం వరకు రథయాత్ర కొనసాగింది.ప్రత్యేక రథంలో మేళతాళాలు,కోలాటాలు, నృత్యాల నడుమ దేవతా మూర్తులను పురవీధుల్లో ఊరేగించారు.అనంతరం టీటీడీ కళ్యాణ మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో

# బోనాల పండుగను పురస్కరించుకొని శాంతి కమిటీ సమావేశం..




### అమ్మవారి స్ఫూర్తితో అందరూ శాంతియుతంగా బోనాల జాతరను జరుపకోవాలి.. ఏసీపీ పి. నరేష్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఈనెలలో జరగనున్న ఆషాఢం బోనాల జాతరకు ఆలయ కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకొని భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని తొట్టెల, ఫలహారం బండ్ల ఊరేగింపులలో ఎలాంటి అవంచానియా సంఘటనలు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై బాలానగర్ పోలీసులు ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులతో శాంతి సమావేశం సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ సస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే బొనాల పండుగ సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక అని అమ్మవారి స్ఫూర్తితో అందరూ శాంతియుతంగా బోనాల జాతరను జరుపకోవాలని ఏసీపీ నరేష్ రెడ్డి పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులకు నిర్వాహకులకు పలు కీలక సూచనలు చేశారు, ఇందులో భాగంగా స్థానికులు పోలీసులకు మద్దతుగా ఉంటూ రాబోయే బోనాల పండుగను శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని, శాంతి భద్రతలను పరిరక్షించడానికి బాలానగర్ ఖ్యాతిని కాపాడేందుకు ఉత్సవ కమిటీ సభ్యుల, నిర్వాహకులు అవిశ్రాంత కృషిని కొన సాగించాలని కోరారు. నిర్వాహకులు ప్రతిఒక్కరు మీసేవ ద్వారా తాగు అనుమతులు తీసుకోవాల్సిందిగా కోరారు.మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట, మహిళల భద్రత, ట్రాఫిక్ సమస్యలపై క్షేత్ర స్థాయిలో ఉండే నిర్వాహకులు తగిన సహకారం అందించాలన్నారు. బోనాల పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నమన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు,పుకార్లు వ్యాపించి శాంతి భద్రతలకు విగాథం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సరితా పటేల్ రెడ్డి, హాజీ మియా, నర్సింహులు,పిఎస్ఐలు వెంకటేశం, వినోద్, ఏఎస్ఐ హనుమయ్య,ఇతర సిబ్బంది ఆలయ కమిటీ సభ్యులు,బోనాల నిర్వాహకులు పాల్గొన్నారు...

# సీతారాములపై ఒట్టేసి చెప్పు.. ఆసుపత్రి నిర్మిస్తానని అన్నావా..లేదా..?

### ఎమ్మెల్యే కృష్ణా రావు కు కాంగ్రెస్ నేత ఎం.యుగంధర్ రెడ్డి సూటి ప్రశ్న..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

బాలానగర్ ప్రాంత పేద ప్రజల పట్ల కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చిన్న చూపు చూస్తూ ఏమాత్రం పట్టించుకోకుండా తాను నివసించే కూకట్ పల్లి ప్రాంతం వైపు అధికంగా శ్రద్ధ చూపిస్తున్నాడని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. శనివారం ఒక ప్రకటనలో పేర్కొంటూ కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని గత సంవత్సరం నుండి నిధులు వేచించి 100 పడకల ఆసుపత్రి నిర్మాణం కాకుండా, స్థలం స్వాధీనం చేసుకోవాలని ఎమ్మెల్యే చేసిన కృషి, బాలానగర్ లో 100 పడకల ఆసుపత్రి కట్టిస్తా అని చెప్పిన మాటపై ఎందుకు అంతగా శ్రద్ధ చూపించలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల సందర్భంగా బాలానగర్ లోని 47 ఎకరాల ప్రభుత్వ లీజు భూముల్లో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి కట్టిస్తానని అనేక ఎన్నికల బహిరంగ సభల్లో చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. బాలానగర్ ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన ఆసుపత్రిపై ప్రత్యేకమైన కృషి ఎందుకు చేయలేదని, సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నాడు. తాను చెప్పేది అబద్ధం అయితే, బాలానగర్ లోని 47 ఎకరాల ప్రభుత్వ లీజు భూముల్లో 100 పడకల ప్రభుత్వం ఆసుపత్రి నిర్మిస్తానని అనలేదని ఎమ్మెల్యే తన సొంత నిధులతో నిర్మించిన సీతారాముల వారి దేవాలయంపై ఒట్టు వేసి చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆడుతున్న డ్రామాలను దయచేసి గమనించాలని కోరారు. బాలానగర్ లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించినట్లయితే స్థానిక పారిశ్రామిక ప్రాంతంలో పనిచేసే వేలాది మంది కార్మిక కుటుంబాలు వైద్యానికి కు నోచుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. బాలానగర్ ప్రాంత పేద ప్రజలకు వైద్యం అక్కర లేదని కూకట్ పల్లి లో ప్రభుత్వ ఆసుపత్రిని కట్టించడం ఎంత విడ్డూరంగా ఉందో బాలానగర్ ప్రాంత ప్రజలు దయచేసి గమనించాలని కోరుతూ పిలుపునిచ్చారు. కూకట్ పల్లి కి అంత శ్రద్ధ వహించినప్పుడు, బాలానగర్ కు ఎందుకు అంత శ్రద్ధ తీసుకోలేదు, అంటే ఎమ్మెల్యేకు బాలానగర్ ప్రాంత ప్రజలు కూడా ఓట్లు వేసి గెలిపించలేదా..?

# పాతర్లపాడులో పల్లె దవాఖాన నేషనల్ క్వాలిటీ అసెస్మెంట్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలంలో పాతర్లపాడు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం వారు నిర్వహించే నేషనల్ క్వాలిటీ అసెస్మెంట్ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం వారు వర్చువల్ గా మొత్తాన్ని ఏడు విభాగాలుగా విభజించి అన్ని వసతులు మరియు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు అందే సౌకర్యాల గురించి సవివరంగా అడగడం జరిగినది. ఏడు విభాగాలకు గాను ఒక్కొక్క విభాగానికి తగిన మార్కులు ఏర్పాటు చేసి క్షుణ్ణంగా వర్చువల్ గా అనగా వీడియో కాల్ ద్వారా పరిశీలించినారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి ,ఎన్సీడీ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ రామారావు , జిల్లా ఎన్.హెచ్.ఎం ప్రోగ్రాం ఆఫీసర్ దుర్గా , మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో పాతర్లపాడు నందు జరిగినది డాక్టర్ ఫిరోజ్ కాను , డాక్టర్ నైటింగేలు దృశ్య మాధ్యమం ద్వారా సవిదరంగా అడిగి తెలుసుకుని అసెస్మెంట్ చేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కంట్రోల్ ప్రోగ్రాం ఉపేందర్, ఎమ్మెల్యే హెచ్ పి గ్రీష్మ మధుమయి ,ఎల్టి సైదులు ,ఫార్మసిస్టు శ్రీనివాస్, డీఈఓ ఉదయ్ కుమార్, సిహెచ్ఓ వీరేందర్, సూపర్వైజర్లు జ్యోతిరత్న, కృష్ణారావు , సిస్టర్లు నరసమ్మ లక్ష్మి రేణుక అదేవిధంగా ఆశాలు సుజాత, పద్మ, దైవమ,నాగమణి, సరస్వతి, నాగేంద్ర , పాతర్లపాడు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ పిచ్చయ్య , మాజీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ , మాజీ ఎంపీటీసీ బుర్ర ప్రసాద్ , గ్రామ పెద్దలు అందరూ పాల్గొని సహకరించినారు.

# జులై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మె వాల్ పోస్టర్ విడుదల..

### కార్మికులను బానిస లుగా చేసే 4 లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలి

### సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




బాలానగర్ పారిశ్రమిక ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తూ కట్టు బానిస లు చేసే 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చెయ్యాలని జులై 09 న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చెయ్యాలని పారిశ్రామిక కార్మికులు జిహెచ్ఎంసి కార్మికుల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ లు విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ దేశంలోని సంఘటిత రంగమైన కార్మికులు, అసంఘటిత రంగమైన కార్మికులు స్కీం వర్కర్లు వ్యవసాయ కార్మికులు, రైతు కూలీలు సమస్త కార్మిక వర్గం ఐక్యం కావలసిన సమయం జులై 9న జరగబోయే దేశవ్యాప్త సమ్మె అని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం నిస్సిగ్గుగా బడా కార్పొరేట్ లకు దేశాన్ని తాకట్టు పెట్టాలనే ఉద్దేశంతో చట్టాలలో మార్పులు తెస్తూ బడా కార్పోరేట్లకి అనుకూలమైన విధంగా చట్టాలను మార్చుతూ దేశా కార్మిక వర్గాన్ని బానిసలుగా చేయడమే కేంద్ర ప్రభుత్వ వైఖరి లా కనిపిస్తుంది. 44 చట్టాలుగా ఉన్న కార్మిక చట్టాలను 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోర్డ్ తెచ్చుతూ బడా కార్పొరేట్ యాజమాన్యాలకు మేలు చేసే విధంగా చట్టాలను తీసుకు రావడం దుర్మార్గమని కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. శ్రమ దోపిడి గురవుతున్నాను శివకుదగ్గ వేతనం కావాలని అడిగే అవకాశం లేకుండా చట్టంలో మార్పు తెస్తున్నారు. కార్మికులందరూ ఐక్యంగా యూనియన్ పెట్టుకొని కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవాలని అనుకుందామంటే యూనియన్ పెట్టుకోకుండా చట్టాలను తెస్తున్నారు. యజమానికి కార్మికుడ్ని తనకు వచ్చినప్పుడు ఉద్యోగం నుంచి తొలగించే అవకాశం చేస్తూ చట్టం చేస్తున్నారు ఇలాంటి లేబర్ కోడ్లు యాజమాన్యాలను బతికించడమే తప్ప కార్మికుల నట్టేట ముంచేయడమే ఈ దేశ వ్యాప్త సమ్మెతో బిజెపి కేంద్ర ప్రభుత్వం అహంకారాన్ని తిప్పికొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, లక్ష్మణరావు, మోహన్,నాగరాజు, మూర్తి, లక్ష్మి, అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు...

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
29-06-2025


# గుంతల రహదారి.. ప్రమాదాల నిలయం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలం శివారులో దూపల్లి గేట్ నుంచి రెంజల్, షాటాపూర్, కందకుర్తి మీదుగా వెళ్లే ప్రధాన రహదారి ప్రస్తుతం వాహనదారులకు పెద్ద సవాలుగా మారింది.ఈ రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతలు, ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులకు ప్రాణసంకటంగా మారాయి.గుంతలను తప్పించుకునే ప్రయత్నంలో లేదా వాటిలో పడటంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదాల వలయం...ప్రతిరోజూ పనులకు వెళ్లి రాత్రి పొద్దుపోయి తిరిగి వచ్చే ఉద్యోగులు, కూలీలు ఈ రోడ్డుపై ప్రయాణించడానికి భయపడుతు న్నారు. చీకట్లో గుంతలు సరిగా కనిపించక తరచుగా ప్రమాదాల బారిన పడుతు న్నామని వారు వాపోతున్నారు. ఈ రోడ్డు గుంతల మయంగా మారడంతో ద్విచక్ర వాహనాలతో పాటు ఇతర వాహనాలు కూడా తీవ్రంగా దెబ్బతింటున్నాయని వెబుతు న్నారు.అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం...రెంజల్ మండల ఎమ్మార్వో కార్యాలయానికి జిల్లా స్థాయి అధికారులు ఈ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగిస్తున్న ప్పటికీ, రోడ్డు దుస్థితిపై ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ నాయకులు, ప్రస్తుత అధికారులు తక్షణమే స్పందించి, రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చివేసి, రహదారిని మరమ్మత్తు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. వాహనదారులు సురక్షితంగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ సమస్యపై అధికారులు త్వరితగతిన స్పందించి, ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ బాలికల కళాశాలకు 8 వైట్ బోర్డుల వితరణ చేసిన ఖమ్మంపాటి విజయ్...

### ఖమ్మంపాటి విజయ్ కు కృతజ్ఞతలు తెలిపిన ప్రిన్సిపాల్ సదానందం...




టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, మహబూబాబాద్ కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహబూబాబాద్ కు చెందిన ఖమ్మం పాటి విజయ్ 20,000 విలువ గలిగిన 8 వైట్ బోర్డులను కళాశాలకు వితరణ చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థు లందరికీ ప్రభుత్వ కళాశాలలలు అండగా ఉండి చక్కని జీవితాన్ని ఇస్తున్నాయని ,ప్రభుత్వ కళాశాలలో సకల సౌకర్యాలు, నిష్ణాతులైన అధ్యాపకులు, పని చేస్తున్నారని, తలి దండ్రులు విషయాన్ని గమనించి ప్రభుత్వ కళాశాలలలోనే విద్యార్థులను జాయిన్ చేసు న్నారని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో చేరిన విద్యార్థులకు ఎంసెట్ ర్యాంకులను బట్టి అన్ని కళాశాలలో ఉచితంగా ఇంజనీరింగ్ విద్యను ప్రభుత్వం కల్పిస్తుందని, ఈ విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలని కోరారు.కళాశాల అభివృద్ధి కొరకు ఖమ్మంపాటి విజయ్ గతంలో 40, 000 ఈ సంవత్సరం 20 వేల రూపాయలను కళాశాల పేద విద్యార్థుల సౌకర్యాల కొరకు అందజేశారని ఈ సందర్భంగా విజయ్ ను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం ప్రశంసించి , సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ కుమార్ ,సాదిక్ అలీ, పర్వీన్ బేగం, జె స్వాతి, చొప్పరి శ్రీనివాస్, రవి కిరణ్ , బి శ్రీను, స్వాతి రాణి ,సరిత , నవీన్ , కిరణ్ కుమార్, సురేందర్, సృజన, స్వరూప, శ్రవణ్, అఫ్రోజ్, యాకయ్య, రవి, భాగ్యలక్ష్మి, లక్ష్మీ , కళావతి తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు..

### పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం నమలపాడు ఏకలవ్య గురుకుల పాఠశాలలో 10వ, తరగతి పాసైన విద్యార్థుల అభిప్రాయాన్ని కలుసుకోకుండా విద్యార్థులను వాళ్ళ ఇష్టారాజ్యంగా చదవాలనుకునే విద్యార్థుల అభిప్రాయాన్ని తెలుసుకోకుండా వాళ్లను వాళ్ళ ఇష్టం వచ్చిన గ్రూపులలో నెట్ వేయడం సరికాదు. అని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థుల అభిప్రాయానికి తెలుసుకోకుండా మీ యొక్క ఇష్టారాజ్యంగా విద్యార్థులను ఏ గ్రూపులో పడితే ఆ గ్రూపును మీరు ఎలా డిసైడ్ చేసి వాళ్లను వేస్తారు. అని చదువుకునేది ఎగ్జామ్ రాసేది వాళ్ల లేదా మీరా అని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ప్రశ్నించారు. విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకోకుండా మీ యొక్క ఇష్టంగా విద్యార్థుల గ్రూపును మీరు ఎలా డిసైడ్లు చేస్తారు, అని మండి పడ్డారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకూడదని హెచ్చరించారు. తక్షణమే ఏక లవ్య గురుకులంలో చదివే విద్యార్థులకు వాళ్లు ఏ గ్రూప్ తీసుకుంటారో వాళ్ళ అభిప్రాయాలను తెలుసుకొని ఆ యొక్క గ్రూపులో జాయిన్ చేయండి విద్యార్థులకు ఇష్టం లేని గ్రూపులలో పెట్టి వాళ్ళ జీవితాలతో చెలగాటం ఆడితే సహించేదే లేదని అన్నారు. తక్షణమే విద్యార్థులకు ఇష్టం ఉన్న గ్రూప్లో వాళ్లను పెట్టి వాళ్ళ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. విద్యార్థులకు ఇష్టం లేని గ్రూపులో పెట్టి వాళ్లతో చెలగాటమాడితే ఊరుకునేది లేదని గట్టిగా ప్రశ్నించారు తక్షణమే విద్యార్థులకు ఇష్టం ఉన్న గ్రూపులలో అడ్మిషన్ చేసి వాళ్ళ సమస్యలను పరిష్కరించాలి లేనియెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో వినేష్, సిద్దు, మహేందర్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలోని ఓ ఆర్ ఆర్ ఫ్లైఓవర్‌కు “పీ.జె.ఆర్ పేరు పెట్టడం అభినందనీయం..

### ఈ ప్రాంత అభివృద్ధికి పీజేఆర్ ఎనలేని కృషి చేశారు

### నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు..

### కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేస్తూనే పేదల నాయకునిగా పేరు అందిన సీఎల్పీ మాజీ నేత పి జనార్ధన్ రెడ్డి పేరును కొండాపూర్ గచ్చిబౌలి ఫ్లైఓవర్ కు నామకరణం చేయడం అభినందనీయమని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. పీజేఆర్ పేరున ఫ్లైఓవర్ ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల నాయకునిగా ఒకప్పటి ఖైరతాబాద్ నియోజకవర్గంకు ప్రాతినిధ్యం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సమస్యలపై గళం విప్పిన నేత పీజేఆర్ అని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ అన్నారు. నా రాజకీయ గురువు, ఒకప్పటి ఖైరతాబాద్ నియోజకవర్గంకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర నేతగా నేతగా పిజెఆర్ ఎదిగారని కొనియాడారు.ఆయన సేవలకు గుర్తింపుగా గచ్చిబౌలిలోని ఓ ఆర్ ఆర్ ఫ్లైఓవర్‌కు “పీ.జె.ఆర్ ఫ్లైఓవర్”గా నామకరణం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డికి, కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి రాష్ట్ర ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇలాగే మున్ముందు మరిన్ని గుర్తింపులు అందించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం అని స్పష్టం చేశారు. పీ.జె.ఆర్ మన మధ్య లేకపోయినా, ఆయన త్యాగాలు, సేవలు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా వెలుగుతూనే ఉంటాయని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు...

# శ్రీకాకుళం జిల్లాలో పనికి వెళ్లిన భర్త అనుమానాస్పద మృతి

### భార్య ఫిర్యాదుతో కేసు నమోదు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం అంబం గ్రామానికి చెందిన గుంత లక్ష్మి అనే మహిళ తన భర్త గుంత గంగారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంపై ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.తన భర్త మరణంపై ఆమె తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, జూన్ 15న జరపతి సాయికుమార్ అనే వ్యక్తి గుంత గంగారం, పిస్క బుచ్చయ్యలను శ్రీకాకుళం జిల్లాకు పని నిమిత్తం తీసుకెళ్లాడు.గంగారం కల్లుకు అలవాటు ఉన్నందున, శ్రీకాకుళంలో అది లభించకపోవడంతో అతను మతిస్థిమితం కోల్పోయి ప్రవర్తించడం ప్రారంభించాడు. ఈ విషయాన్ని జరపతి సాయికుమార్ ఫోన్ చేసి లక్ష్మికి తెలియజేశాడు.తన భర్తను తిరిగి గ్రామానికి తీసుకువస్తున్నట్లు కూడా అతను చెప్పినట్లు లక్ష్మి పేర్కొంది. ఈ క్రమంలో జూన్ 26న వారు నిజామాబాద్ చేరుకున్నారని జరపతి సాయికుమార్ నుండి లక్ష్మికి మరో ఫోన్ వచ్చింది. అదే రోజు సుమారు సాయంత్రం గుంత గంగారం, పిస్క బుచ్చయ్య ఇంటికి తిరిగి వచ్చారు. ఇంటికి వచ్చిన తర్వాత, గంగారాన్ని ఇంట్లో పడుకోబెట్టారు. సాయంత్రం పని నుండి ఇంటికి తిరిగి వచ్చిన లక్ష్మి, తన భర్త అప్పటికే మరణించి ఉండటం చూసి దిగ్భ్రాంతి చెందింది. వెంటనే మృతదేహాన్ని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తన భర్త మృతిపై అనుమానం ఉందని లక్ష్మి తన ఫిర్యాదులో స్పష్టంగా పేర్కొంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# యువతిపై లైంగిక దాడి, బ్లాక్‌మెయిల్.. యువకునిపై కేసు నమోదు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ప్రేమపేరుతో మోసం చేసి,వీడియోలతో బెదిరించి ఓ యువతిపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడిన ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన షేక్ ముజాహిద్ (24) అనే యువకుడిపై ఎడపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు వివరాల ప్రకారం, బాధితురాలు 2019లో నిజామాబాద్‌లో తన చదువు నిలిపివేసి,తరచుగా ఎడపల్లిలోని తన అమ్మమ్మ ఇంటికి వెళ్లేది. అక్కడ తన చిన్న చెల్లెలితో కలిసి అనీషా టైలర్స్ వద్ద బట్టలు కుట్టించుకోవడానికి వెళ్లినప్పుడు, టైలర్స్ మేనల్లుడు షేక్ ముజాహిద్‌తో పరిచయం ఏర్పడింది. ఇద్దరూ దాదాపు రెండేళ్లుగా ఫోన్‌లో మాట్లాడుకుంటున్నారు. ఈ క్రమంలో ముజాహిద్ బాధితురాలిని మాయ మాటలతో బ్లాక్‌మెయిల్ చేయడం ప్రారంభించాడు.సుమారు రెండేళ్ల క్రితం,ముజాహిద్ తన పుట్టినరోజు వేడుక పేరుతో బాధితురాలిని ఎడపల్లిలోని తన ఆమెను మోసం చేసి శారీరకంగా లైంగిక దాడికి పాల్పడ్డా డు. అంతేకాకుండా, ఆ దృశ్యాలను తన మొబైల్‌లో రికార్డు చేసుకున్నాడు. ఆ వీడియోలను ఉపయోగించి ముజాహిద్ బాధితురాలిని పదేపదే బ్లాక్‌మెయిల్ చేస్తూ, తన డిమాండ్లకు ఒప్పుకోకపోతే వీడియోలను వైరల్ చేస్తానని బెదిరించాడు.ఈ బెదిరింపులతో అతను బాధితురాలిని పలుమార్లు బలవంతంగా లైంగి కంగా వాడుకున్నాడు. చివరికి మోసపూరిత మాటలతో ముజాహిద్ తీవ్రంగా బ్లాక్ మెయిల్ చేయడంతో బాధితురాలు తీవ్రమానసిక క్షోభకు గురై తన మణికట్టు కోసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. మే 28న తన కుమార్తెను అడగగా,జరిగిన సంఘటనలన్నీ వివరించింది. తమ కుటుంబానికి, కుమార్తెకు ముజాహిద్ వల్ల ప్రమాదం ఉందని, తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# శ్రీ జగన్నాథ స్వామి రథ యాత్ర లో పాల్గొన్న పి ఏ సి చైర్మన్ గాంధీ...



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రాంనగర్ కాలనీ లో గల ఆర్ ఎస్ బ్రదర్స్ షో రూమ్ వద్ద జాతీయ ప్రధాన రహదారి పై ఇస్కాన్ హరే రామ హరే కృష్ణ మియాపూర్ శాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన శ్రీ జగన్నాథ స్వామి రథ యాత్ర లో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ఇస్కాన్ ప్రతినిధులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ..ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్ముడి నామస్మరణతో నగరం పులకరించింది. జగన్నాథ రథయాత్ర ఆద్యంతం ఆధ్యాత్మికతను ద్విగుణీకృతం చేసింది.జగన్నాథ రథయాత్ర కన్నుల పండువగా సాగింది. హరే కృష్ణ.. హరే రామ భజనలు, నృత్యాలతో భక్తులు పారవశ్యం చెందారు అని వివిధ దేశాల ఇస్కాన్ భక్తులు పెద్ద సం ఖ్యలో పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు. వివిధ మఠాల పెద్దలు పాల్గొని కృష్ణ భజనలు, కీర్తలను ఆలపించారు. కోలాటాలు, నృత్యాలు చేస్తూ రథ యాత్ర కొనసాగింది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు మద్రపు గంగాధర్ రావు ,శా భక్తులు, తదితరులు పాల్గొన్నారు...

# మత్తుతో యువత బంగారు భవిష్యత్తుకు ముప్పు..

### మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానూసరంగా చిన్న గూడూరు మండలం జయ్యారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు నిర్వహించినటువంటి డ్రగ్స్ నియంత్రణ వారోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమంను ఎస్సై ప్రవీణ్ నిర్వహించినారు.మత్తు పదార్థాలపై విద్యార్థుల భవిష్యత్తు మరియు బతుకులు చిత్తవుతున్నాయని ,యువత బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటుందని, ఈ డ్రగ్స్ నివారణ వారోత్సవంలో భాగంగా శనివారం ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల యందు విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలను విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు మొబైల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జిల్లా ఎస్పీ సూచన మేరకు పెయింటింగ్ కాంపిటీషన్ పోటీలను నిర్వహించినారు. విద్యార్థులు ఆపద సమయంలో డయల్ 100కు కాల్ చేయాడం ద్వారా పోలీస్ సహాయం పొందవచ్చని సూచించారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని రాష్ట్ర పోలీసు వ్యవస్థ స్పెషల్ కోర్సులను ఏర్పాటుచేసి ఇటువంటి మాదక ద్రవ్యాలు రవాణా వినియోగం సాగు మొదలగున వాటిపై ప్రత్యేక నిగా ఉంచుతుందని. ఈ కేసుల్లో ఉన్నవారికి శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ చీటింగ్ ఇన్చార్జి సునంద, పాఠశాల హెచ్ఎం ఉషశ్రీ, వెంకటయ్య, శీను పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## యాదాద్రి భువనగిరి జిల్లాలో భవాని పట్టణంలో పూరి జగన్నాథుడి రథయాత్ర.. పాల్గొన్న హరే రామ హరే కృష్ణ భక్తులు...

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



# రాష్ట్రంలో 44 మంది డిఎస్పీల బదిలీలు

రాష్ట్రంలో 44 మంది డిఎస్పీ(సివిల్)లను బదిలీచేస్తూ డిజిపి జితేందర్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. డిఎస్పీ పోస్టింగ్‌లలో జిహెచ్ఎంసి, హైడ్రా, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్‌లకు ప్రాధాన్యత ఇచ్చారు. వై.నాగేశ్వరరావుకు సిసిఎస్ సైబరాబాద్, ఆకుల చంద్రశేఖర్‌కు మహేశ్వరం (ట్రాఫిక్),కె.చంద్రశేఖర్‌రెడ్డికి మాధాపూర్(ట్రాఫిక్), వై.నర్సిహ్మారెడ్డిని జిహెచ్ఎంసి, పి.సత్తయ్యను రాచకొండ ఎస్‌ఒటి, జి.రణవీర్‌రెడ్డికి హైదరాబాద్ సిటి స్పెషల్ బ్రాంచ్, జి.విజయ్‌కుమార్‌కు యాదగిరిగుట్ట, ఎ.శ్రీనివాస్‌కు హైదరాబాద్ ఈస్ట్ జోన్(ట్రాఫిక్), ఎస్.సంపత్‌కుమార్‌కు రాచకొండ కమాండ్ కంట్రోల్, పి.రమేష్‌కుమార్‌కు ఆంటినార్కోటిక్ బ్యూరో, కె.శంకరయ్యకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో, కె.రాంమోహన్ రెడ్డిని హెచ్ఎండిఏకు, ఎ.రవీందర్ రెడ్డిని సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ లతో పాలు పలువురికి స్థానచలనం కల్పించి కొత్త పోస్టింగ్స్ ఇచ్చారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
29-06-2025


# రైతుల కన్నీటి గాధ.. మొలకెత్తని విత్తనాలు

## చెడిపోయిన పంటలు.. గాంధారిలో తీవ్ర ఆందోళన



టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి /గాంధారి

ఖరీఫ్ సాగు ప్రారంభమైన వెంటనే కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని పలు గ్రామాల్లో రైతులు తీవ్రమైన సంక్షోభానికి లోనవుతున్నారు. మొదటిసారి వేసిన విత్తనాలు మొలకెత్తక పోవడంతో పాటు, కొన్ని మొలకెత్తిన పంటలు అధిక తేమ కారణంగా చనిపోవడం రైతులను గంభీర ఆందోళనకు గురి చేస్తోంది. "విత్తనాలు భూమిలోనే కుళ్లిపోయాయి. ఎకరాకు వేల రూపాయల పెట్టుబడి పెట్టాం. ఇప్పుడిలా నష్టపోయినా మళ్లీ విత్తనాలు కొనుగోలు చేసి, సాగు ప్రారంభించాలంటే మన చేతిలో వనరులే లేవు" అని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తి, సోయాబీన్, మొక్కజొన్న వంటివి మొలకలు వేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూస్తున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో తగినంత వర్షాలు పడకపోవడంతో విత్తనాలు నాశనమయ్యాయి. తొలకరిలో కురిసిన వర్షాలపై నమ్మకంతో విత్తనాలు వేసిన రైతులకు ఇప్పుడు తీవ్ర నిరాశే మిగిలింది. మొలకలే రాకపోవడంతో రెండోసారి సాగు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. 'ప్రతి నష్టపోయిన రైతుకు ఎకరాకు తగిన నష్టపరిహారం ఇవ్వాలి. విత్తనాల కోసం మరోసారి ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. ఉచిత విత్తనాలు, రాయితీలతో మద్దతు ఇవ్వాలి." వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పర్యటించి, పంట నష్టం



అంచనా వేసి నివేదికలు సిద్ధం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. బాధిత రైతులకు తక్షణ సాయం అందించకపోతే సాగు మొత్తం నిలిచిపోతుందనే భయంతో ఉన్నారు. ఇది ఒక్క ఏడాది సమస్య కాదని రైతులు గుర్తుచేస్తున్నారు. గతంలోనూ అకాల వర్షాలు, భూగర్భ జలాల తగ్గుదల వల్ల పంటలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు శాశ్వత పథకాలు అవసరమని ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## గాంధారిలో వీధి కుక్కల స్వైరవిహారం

### పలువురు గాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండల కేంద్రంలో వీధికుక్కలు ప్రజలపై భయాందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా పోచమ్మ గల్లీ కాలనీలో పరిస్థితి అత్యంత విషమంగా మారింది. గత రెండు రోజులుగా వీధికుక్కలు స్వైరంగా తిరుగుతూ జనాలపై దాడులకు తెగబడుతున్నాయి. నిన్న ఒక్కరోజే ఆరుగురు పాదచారులు వీరి బారినపడి గాయాలపాలయ్యారు. గాయపడినవారిలో ముగ్గురిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, తీవ్రంగా గాయపడిన వ్యక్తిని మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. దాడులన్నీ కాలనీలోని ప్రధాన వీధుల మధ్య జరిగినట్లు సమాచారం. స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని, వీధికుక్కల బెడద పెరిగిపోతుండటంతో తక్షణమే గ్రామ పంచాయతీ అధికారులు జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ద్విచక్ర వాహనదారున్ని ఢీ కొట్టిన లారీ

### మద్యం మత్తులో ఉన్న డ్రైవర్, ద్విచక్ర వాహనదారులకు తీవ్ర గాయాలు





టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

మండల పరిధిలోని జానకీపురం గ్రామంలో శనివారం రాత్రి 8:45నిమిషాలకు వల్లాపురం గ్రామానికీ చెందిన వేల్పుల పుల్లారావు మరొక వ్యక్తితో కలిసి బోనకల్ వైపు వెళ్తున్న క్రమంలో బోనకల్ వైపు నుంచి వస్తున్న లారీ డ్రైవర్ మద్యం సేవించి అతివేగంతో ఢీ కొట్టడంతో బైక్ పై ఉన్న పుల్లారావు కి తీవ్ర గాయాలయ్యాయి,మరో వ్యక్తి కొద్దిపాటి గాయాలు అయ్యాయి, లారీ డ్రైవర్ వారిని ఆపకుండా బోనకల్ క్రాస్ రోడ్డు వద్ద ప్రయాణం చేయగా స్థానికుల సమాచారంతో పోలీసులు లారీని వెంబడించి బోనకల్ క్రాస్ రోడ్డు వద్ద పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు,అక్కడికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు, ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## కళాకారుల సేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బానోత్ దేవేందర్ నాయక్..

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన "సేవాలాల్ సేన " లంబాడిల ఆత్మ గౌరవ రాష్ట్ర మహా సభలో భాగంగా కవి గాయకులు, తెలంగాణ ఉద్యమ కారుడు బానోత్ దేవేందర్ నాయక్ సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్ మాట్లాడుతూ దేవేందర్ నాయక్ యొక్క రచనలో వచ్చిన అనేక పాటలు జాతిని జాగృతి చేసే విదంగా ఉద్యమ రూపంలో ఉంటాయని అవి నేటి తరానికి చాలా అవసరము అనీ కొనియాడుతూ సంఘము లో కీలక బాధ్యతను అప్పగించడం జరిగింది. తధనంతరం గాయ కుడు దేవేందర్ నాయక్ మాట్లాడుతూ సరైన సమయం లో మంచి బాధ్యతలు ఇచ్చారని బంజారా జాతీకి జరుగుతున్న అన్యాయాలు, అరాచకాలు,దోపిడీ పై నా పాట పోరాటం చేస్తుందని నాకు ఈ గొప్ప అవకాశం, బాధ్యత ను ఇచ్చినందుకు సంఘ నియమ నిబంధన లకు అనుగుణంగా పని చేస్తానని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్‌కి రాష్ట్ర కమిటీకి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## గచ్చిబౌలి పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం..

### పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతుల రాజేందర్ పటేల్




టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

గచ్చిబౌలి పీజేర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతుల రాజేందర్. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, చాట్ల రవి సత్య నారాయణ,రాజేష్ చంద్ర, మహిళా నాయకురాళ్లు విమల, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు..

# కదలని బొమ్మకు 'కవిత'లు చెప్పినా దండగే..!

- టీడీపీ వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జి చాడ మరియా (సురేఖ)
- తీహార్ జైలులో చిప్ప కూడు తిన్నా ఇంకా తెలుసుకోలేదా..?
- కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ టీడీపీ పాఠాలతో పైకొచ్చిన వారే
- చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత కవితకు ఉందా..?
- కవిత వ్యాఖ్యలపై చాడ మరియా (సురేఖ) ఆగ్రహం

వర్ధన్నపేట,జూన్28,టైమ్స్ ఆఫ్ వార్త:



భారత దేశంలో ఒక పరిపాలనా దక్షుడిగా పేరు గాంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయి తెలంగాణ జాగృతి మహిళా నాయకురాలు కవితకు లేదని టీడీపీ వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జి చాడ మరియా (సురేఖ) శనివారం పత్రిక ప్రకటన విడుదల చేస్తూ విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... బనకచర్ల వ్యవహారంపై స్పందిస్తూ మాట్లాడిన కవిత వ్యాఖ్యలపై చాడ మరియా (సురేఖ) ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ దందాలో దేశ వ్యాప్తంగా తెలంగాణ పరువు తీసి తీహార్ జైలులో నెలల తరబడి చిప్పకూడు తిన్న కవిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై విమర్శలకు దిగడం అవివేకం అన్నారు. సముద్రంలోకి వృధాగా పోతున్న గోదావరి వరద నీటిని పట్టుకుని, రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ తాజా ప్రభుత్వ నిర్ణయం ద్వారా పోలవరం–బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు పరిపాలనా శక్తిని అందిస్తూ, రాష్ట్రం జలస్వావలంబన దిశగా ముందడుగు వేసేందుకు ఉపక్రమించిన నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయంగా జరుగుతున్న విమర్శ, ప్రతి విమర్శలు ప్రజలకు సముచితంగా తెలిసే ఆస్కారం ఉండాలన్నారు. దీనిపై అర్థవంతమైన చర్చ జరగాలని చాడ మరియా (సురేఖ) కోరారు. ఇవేమి పట్టించుకోకుండా మనది మంగళవారం.. మందిది సోమవారం అన్నట్లు బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలు గాడి తప్పుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ బిర్యానీ తినిపించి దీనిపై అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం లేదన్న కవిత విమర్శలు సరికావని స్పష్టం చేశారు. కేంద్ర జలశక్తి వనరుల శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు కూడా ఫిర్యాదులు చేశారని దీనిపై సమాలోచనలు జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వంతోపాటు అదేవిధంగా న్యాయస్థానాలు కూడా ఈ అంశంలో న్యాయం చేయడానికి సిద్ధంగా ఉంటాయని ఇవన్నీ పెట్టుకొని బనకచర్లపై రాజకీయంగా లబ్ధి పొందేందుకు కవిత మాట్లాడుతున్న తీరు హాస్యాస్పదమని అన్నారు. కదలని బొమ్మకు కవితలు చెప్పినా .. మారని మనిషికి నీతులు చెప్పినా ఒకటేనని ఆ విషయం కవిత విషయంలో రూడీ అవుతుందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడుని విమర్శించే ముందు కవిత ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. తెలంగాణ సమాజంలో లిక్కర్ చిచ్చు పెట్టిన కవిత సొంత కుటుంబాన్ని కూడా వదలకుండా చిచ్చుపెట్టి అటు పార్టీలో ఇటు సమాజంలో ప్రకంపనలు రేపుతూ రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ఘాటుగా స్పందించారు. రాయలసీమ ను రతనాలసీమగా మార్చుతామని చెప్పింది కవిత తండ్రి కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. రోజా ఇంటికి కెసిఆర్ ఆయన సతీమణితో కూతురు కవిత వెళ్లి చాపల పులుసు తిన లేదా అని మరియా సురేఖ ప్రశ్నించారు. ఆంధ్ర పర్యటనలో ఆనాడు చేసిన వాగ్దానాలు హామీలు మరిచిపోయారా? అని వాటికి సంబంధించిన మీడియా క్లిప్పింగ్స్ తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు.

### మీ తండ్రి కెసిఆర్ పరిపాలన విధ్వంసం గురించి మాట్లాడవా..

మీ తండ్రి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి కవిత మాట్లాడితే బాగుంటుందని చాడ మరియా (సురేఖ) డిమాండ్ చేశారు. కాలేశ్వరం అక్రమాలపై కెసిఆర్, మీ బావ హరీష్ రావుల తీరుపై నోరు విప్పితే బాగుంటుందని కోరారు. అదేవిధంగా కవిత సోదరులు కేటీఆర్ ఈ ఫార్ములా రేస్, డ్రగ్స్ దందా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కవిత స్పందిస్తే ప్రజలు హర్షిస్తారని పేర్కొన్నారు. లిక్కర్ దందాలో తీహార్ జైలులో చిప్పకూడు తిని హైదరాబాద్ బిర్యానీ రుచి గురించి మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని గత పదేళ్లు విధ్వంసం చేసి అన్ని విధాల రాష్ట్రాన్ని అప్పుల్లో నెట్టిన మీ తండ్రి కేసీఆర్ పాలన గురించి ఎన్నో కథలు చెప్పవచ్చని ప్రజలు ఇంకా చెప్పుకుంటున్నారని, మరియా (సురేఖ) విమర్శలు గుప్పించారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పాఠాలు నేర్చుకుని మీ తండ్రి కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారని, ఇదే పార్టీ నుండి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారని పార్టీ ఎందరికో రాజకీయ భిక్ష పెట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ సెంటిమెంట్ పేరిట అధికారంలోకి వచ్చి అనేక కుంభకోణాలు చేసిన కుటుంబానికి అంతకుమించి ఏం తెలుస్తుందని తీవ్రంగా విమర్శించారు.

## ఆరోగ్యశాఖలో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

రాష్ట్రంలో ఆరోగ్య శాఖలో మరోసారి ఉద్యోగాలను భర్తీ చేయడానికి సిద్ధమైంది. ఈ మేరకు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. మల్టీ జోనల్ 1లో 379 పోస్టులు, మల్టీ జోనల్ 2లో 228 పోస్టుల భర్తీకి నియామక ప్రక్రియ జరగనుంది. మూడు రోజుల క్రితమే డెంటల్ అసిస్టెంట్ సర్జన్, స్పీచ్ థెరపిస్ట్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా, తాజాగా మరో నోటిఫికేషన్ జారీ చేసింది. జులై 10వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు టిజిఎంహెచ్ఎస్ఆర్‌బి తెలిపింది. జులై 17వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొంది.అనంతరం ఒక రోజు అంటే జులై 19 వరకు దరఖాస్తుల సవరణకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 18 నుంచి 46 ఏళ్ల లోపు ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఎస్సి,ఎస్‌టి, బిసి, ఇడబ్ల్యూఎస్ కేటగిరీల వారికి 5 ఏళ్ల వయో పరిమితి సడలింపు ఇవ్వగా, ఎక్స్ సర్వీస్‌మెన్, ఎన్‌సిసి అభ్యర్థులకు 3 ఏళ్ల సడలింపు ఇచ్చారు. అర్హులైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ - https://mhsrb.telangana.gov.inలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తారని బోర్డు స్పష్టం చేఇసంది. దరఖాస్తు ఫీజు రూ.500 లు కాగా ప్రాసెసింగ్ ఫీజు రూ.200 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సి, ఎస్‌టి, బిసి, ఇడబ్ల్యూఎస్, వికలాంగ అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ పోస్టుకు ఎంపికైన వారికి వేతనం యుజిసి స్కేల్ ప్రకారం రూ.68,900 నుంచి – రూ.2,05,500 మధ్య ఉంటుంది.

### 18 నెలల్లో 8 వేలకుపైగా పోస్టులు భర్తీ

రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో గడిచిన 18 నెలల్లో దాదాపు 8 వేలకుపైగా పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసింది. మరో 1,931 మల్టీపర్పస్ ఫీమేల్ హెల్త్ అసిస్టెంట్, 2,322 నర్సింగ్ ఆఫీసర్లు, 1,284 ల్యాబ్ టెక్నీషియన్, 732 ఫార్మసిస్ట్ పోస్టులకు సంబంధించిన భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే ఆయా పోస్టుల ఫలితాలు విడుదల కాగా, మెరిట్ జాబితాలను అధికార యంత్రాంగం సిద్ధం చేస్తోంది. కాగా, 48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్, 4 స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టుల నియామకాలకు చేపట్టేందుకు గురువారం మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు వేర్వేరుగా రెండు నోటిఫికేషన్లు విడుదల చేసిన విషయం తెలిసిందే.

## ఐ ఫోన్ కోసం దారుణ హత్య

సోషల్ మీడియాలో లైక్‌లు, కామెంట్ల కోసం యువత ఎటువంటి దారుణాలకైనా ఒడిగడుతున్నారు. తాజాగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు మైనర్లు ఐఫోన్‌లో రీల్స్ చిత్రీకరిస్తే ఎక్కువ లైక్‌లు వస్తాయనే ఆలోచనతో ఐఫోన్ కోసం ఓ యువకుడి గొంతు కోసి, హత్య చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ౌ% బెంగళూరుకు చెందిన షాదాబ్ (19) అనే యువకుడు తన మేనమామ వివాహానికి హాజరయ్యేందుకు ఇటీవల ఉత్తరప్రదేశ్ లోని నాగౌర్ గ్రామానికి వచ్చాడు. జూన్ 21 నుంచి అతడు కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారమిచ్చారు. గాలింపు చేపట్టిన పోలీసులు గ్రామం వెలుపల శిథిలావస్థలో ఉన్నబావిలో అతడి మృతదేహం ఉన్నట్టు గుర్తించారు. మృతుడి మెడపై కత్తిపోట్లు, తలపై తీవ్ర గాయాలు ఉండడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అతడి ఫోన్ లొకేషన్ ఆధారంగా గ్రామం లోని 14,16 ఏళ్ల ఇద్దరు మైనర్ బాలురను పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. దర్యాప్తులో ఐఫోన్‌లో రీల్స్ చేయడం వల్ల వీడియోలు హై క్వాలిటీతో వస్తాయనే ఆలోచనతో ఐఫోన్ కోసం అతడిని హత్య చేసినట్టు బాలురు అంగీకరించారు. సంఘటన జరిగిన రోజున వారు రీల్స్ చేద్దామని చెప్పి షాదాబ్‌ను ఊరి చివర ఉన్న నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి గొంతుకోసి , బండరాయితో తలపై మోది హత్య చేసినట్టు పేర్కొన్నారు. హత్య అనంతరం ఆయుధాలను దాచడానికి సహకరించిన మరో బాలుడిని కూడా అరెస్టు చేసి వారిని గోండా ప్రాంతం లోని డివిజనల్ జువైనైల్ హోమ్‌కు తరలించినట్టు పోలీసులు చెప్రాఉ.

## ఢిల్లీలో మూడు రోజుల పాటు లాల్ దర్వాజా బోనాలు



ఢిల్లీలో మూడు రోజుల పాటు లాల్ దర్వాజా బోనాలు నిర్వహించనున్నట్టు శనివారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ వర్గాలు, సింహవాహిని మహంకాళి దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. సింహవాహిని మహంకాళి అమ్మవారి ఉత్సవాలు జూన్ 30 నుంచి జూలై 2వ తేదీ వరకు తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఢిల్లీలో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించను న్నట్లు వారు పేర్కొన్నారు. జూన్ 30 వ తేదీన తెలంగాణ భవన్‌లో ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. జూలై 1 వ తేదీన ఇండియా గేట్ నుంచి తెలంగాణ భవన్ వరకు మహంకాళి అమ్మవారి ఊరేగింపు ఉంటుందని వారు వెల్లడించారు. జూలై రెండో తేదీన పోతురాజు, కళాకారుల నృత్యాలు ఉంటాయని, పదేళ్ల నుంచి ఢిల్లీలో తెలంగాణ భవన్‌లో సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఢిల్లీలో ఉన్న తెలుగు వారంతా పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొనాలని వారు ఆహ్వానం పలికారు. లాల్ దర్వాజా బోనాలు ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో పలువురు ప్రముఖులు రాబోతున్నారని సింహవాహిని మహంకాళి దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

TIMES OF VARTHA (29-06-2025)1234_times of varha main (13-2).qxd 6/29/2025 6:24 AM Page 7



# 'ఇందిరమ్మ ఇండ్ల' నిర్మాణాల్లో అవినీతి..

(మొదటి పేజీ తరువాయి)..

ఇదే అదునుగా ఆ వార్డుకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కమిటీ సభ్యుడు అందే నరేష్, లబ్ధిదారు రాలైన అంజమ్మ కుమారుడు దాసారం లక్ష్మణ్ తండ్రి ఎల్లయ్య నుండి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల లోన్ ఇప్పి స్తానంటూ ముందుగా రూ.20వేలను కొన్ని రోజుల క్రితం తీసుకెళ్లినట్లు అతను అతని భార్య తెలిపింది. అంతేగాక ఫ్రీ గ్రౌండింగ్ నిర్మాణాన్ని సంబంధిత అధికారులతో కలిసి జియో ట్యాగింగ్ కూడా చేయించలేదని వారు వాపోతన్నారు. పట్టణంలో పలు వార్డులలో, గ్రామాలలో ఈ వ్యవహారం ఇలా గనే కొనసాగితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని రాజకీయ పరిశీలకు భావిస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇండ్ల నిర్మాణాలలో వెలుగు చూస్తున్న అవినీతి ఆరోపణలను అరికట్టకపోతే, అవినీతికి పాల్పడుతున్న ఇందిరమ్మ కమిటీ సభ్యుల పై కఠినమైన చర్యలు చేపట్టకపోతే పార్టీ ప్రజల్లో అప్రతిష్టపాలు అయ్యే ఆస్కారం ఉందని రాజకీయ పరిశీ లకులు భావిస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలు ఇవే..



- ☞ తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ఇందిరమ్మ యాప్ సర్వే చేసిన సమయంలో చూపిన సొంత స్థలం ప్రాంతంలో లబ్ధిదారుడే ముగ్గు పోసుకోవాలి. మరోచోట ఇల్లు కట్టుకుంటే వారికి ఇందిరమ్మ ఇంటిని అధికారులు రద్దు చేస్తారు.
- ☞ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసిన తర్వాత గ్రామ కార్యదర్శికి సమాచారం అందించాలి.
- ☞ గ్రామ కార్యదర్శి అక్కడికి వచ్చి పరిశీలించి, ఫొటోలు తీసి ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ ప్రదేశాన్ని జియో ట్యాగింగ్ సైతం చేయనున్నారు.
- ☞ కనీసం 400 చదరపు అడుగులు కంటే తక్కువ కాకుండా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాల్సి ఉంటుంది.
- ☞ ముఖ్యమైన అంశం ఏంటంటే.. ఇంటికి ముగ్గు పోసినప్పుడు మీకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం లభించదు.
- ☞ ఇంటి పునాది పూర్తి చేస్తే మొదటి విడతలో భాగంగా రూ.1 లక్ష ను లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తారు.లి
- ☞ లబ్ధిదారులకు ప్రతి ఇంటికి 8 ట్రాక్టర్ల ఇసుకను అందించనున్నారు
- ☞ ఇసుకకు సంబంధించిన కూపన్లను ఎమ్మార్వో గానీ, లేక ఆర్డీవోల ద్వారా లబ్ధిదారులకు అందించనున్నారు
- ☞ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా సిమెంటు, స్టీలు వంటి నిర్మాణ సామగ్రిని తక్కువ ధరకు సమకూర్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు.
- ☞ ఏఈ/ఎంపీడీవోలు ఫీల్డ్ విజిట్ చేసి, ఇంటి నిర్మాణం పూర్తయిన దశలను బట్టి లబ్ధిదారుడికి జమ చేసే ఆర్థిక సాయం కోసం ప్రభుత్వానికి సిఫార్సు చేస్తారు.

పలు గ్రామాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి.
మిగతా గ్రామాల్లో మరో వారం రోజుల్లో ఫ్రీ గ్రౌండింగ్ పూర్తి చేయడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# న్యూస్ చానల్ కార్యాలయంపై దాడి

## కేటీఆర్‌పై అవాస్తవ వార్తలు ప్రసారం చేస్తున్నారని ఆరోపణ

## బీఆర్ఎస్ నేత గెల్లు శ్రీనివాస్ అరెస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసు విషయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అవాస్తవ వార్తలు ప్రసారం చేస్తున్నారనే ఆరోపణలతో ఆగ్రహించిన బీఆర్ఎస్ కార్యకర్తలు మహాన్యూస్ టీవీ చానల్ కార్యాలయంపై దాడి చేశారు. వాహనాలు ధ్వంసం చేశారు. వివరాల్లోకెళ్తే.. శనివారం మహాన్యూస్ కార్యాలయం వైపు ఒక్కసారిగా గుంపులా వచ్చిన బీఆర్ఎస్ కార్యకర్తలు ముందుగా ఆఫీసు ఎదురుగా ఉన్న కార్లపై దాడికి దిగారు. "ఖబడ్దార్" అంటూ నినాదాలు చేస్తూ రాళ్లు రువ్వారు. అద్దాలు పగలగొట్టారు. అనంతరం కార్యాలయం లోపలకు చొచ్చుకెళ్లి రిసెప్షన్‌తో పాటు స్టూడియోను ధ్వంసం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తల దాడితో ఉద్యోగులంతా భయాందోళనకు గురయ్యారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో కేటీఆర్‌పై మహాన్యూస్‌లో అభ్యంతరకర విషయాలు వస్తున్నాయని వారు ఆరోపించారు. తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారన్నారు. రామన్నపైనే కామెంట్స్ చేస్తారా.. అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వారు అక్కడి నుంచి ఎవరికి వారుగా వెళ్లిపోయారు. దాడి అనంతరం మహా టీవీ అధినేత వంశీ విలేకరులతో మాట్లాడారు. తాము అడ్డగోలుగా కథనాలను ప్రసారం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవచ్చని.. ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలపొచ్చని.. ఇలా దాడులు చేయడం సరైన విధానం కాదన్నారు. ఈ విషయంలో తాను వెనక్కి తగ్గబోనని.. దాడి చేసిన వ్యక్తులపై పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తర్వాత ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేత గెల్లు శ్రీనివాస్‌ను బీఆర్ఎస్ భవన్‌లో పోలీసులు అరెస్టు చేశారు.

# ప్రధాని మోడీకి ' ధర్మచక్రవర్తి' బిరుదు

విజ్ఞాన్‌భవన్‌లో జరిగిన సభ నేపథ్యంలోనే జైన అత్యున్నత మండలి ప్రధాని మోడీకి ధర్మ చక్రవర్తి పురస్కారం అందించారు. ధర్మనిబద్ధతత పాటించే పాలకులకు , ధర్మ పరిరక్షణ సంకల్పం కల్గిన వారికి ఈ బిరుదు ప్రసాదించడం జరుగుతుంది. ఈ విశిష్ట పురస్కారానికి తాను అర్హుడినని తాను భావించడం లేదని, అయితే సాధువులు బహుకరించే వాటిని దివ్య ప్రసాదంగా స్వీకరించడం భారతీయ సంస్కృతి, ఈ క్రమంలోనే ఈ గౌరవాన్ని తాను ప్రసాదంగా తీసుకుంటున్నానని తెలిపారు. జైన సాధు మహారాజు జయంతి ఉత్సవాలను కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ, భగవాన్ మహావీర్ అహింసా భారతి ట్రస్టు సంయుక్తంగా నిర్వహించాయి.



# మహా అద్భుతం.. మన భారతం

(మొదటి పేజీ తరువాయి)..

అనుభవం దక్కించుకోవడం తనకు గర్వకారణం అన్నారు.భూ త లం నుంచి 400 కిలోమీటర్ల దూరంలో ఈ మజిలీకి తన ఈ ప్ర యాణం తన సొంతం కాదని, ఇది మొత్తం జాతి పయనం అని వ్యాఖ్యానించారు. ప్రధానితో మాట్లాడుతున్నప్పుడు ఆయనలో చెప్పలేనంత సంతోషం వెల్లివిరిసింది. తాను ఓ వ్యోమగామిని అవుతానని, ఇంతదూరం తరలివస్తానని ఎప్పుడూ అనుకోలేదన్నారు. అయితే మీ నాయకత్వంలో దేశం, ఈ దేశ యువత అనేక ఆకాంక్షలు కలలను నెరవేర్చుకునే స్థాయికి చేరుకుంటుందని, ఈ సమున్నత ప్రయాణం ఇందుకు ఉ దాహరణ అని ప్రధానికి తెలిపారు. జాతి తరఫున శుక్లాకు ప్రధాని అభినందనలు తెలిపారు. నువ్వు చరిత్ర సృష్టించావయ్యా.. 140కోట్ల మందికి గర్వకారణంగా నిలిచావని కొనియాడారు. పేరుకు తగ్గట్లుగానే జర్నీ ఉందని చమత్కరించారు. శుభాంశు ద్వారా భారత దేశ అంతరిక్ష పరిశోధనలు, ప్రయాణాలు శుభారంభం అవుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ..

(మొదటి పేజీ తరువాయి)..



వాటిని జిల్లాలకు తరలించా మన్నారు. నగరంలోకి 3వేల ఎలక్ట్రిక్ బస్సులు తీసుకువస్తున్నట్టు చెప్పారు. ఆటోల కొనుగోలు పైనా నిషేధాన్ని తొలగించి ఎలక్ట్రికల్, సీఎన్‌జీ ఆటోలకు అనుమతి ఇస్తున్నామన్నారు. పీజేఆర్ ఇల్లు జనతా గ్యారేజ్‌లా ఉండేదని చెప్పారు. పీజేఆర్ పోరాటంతోనే నగరానికి కృష్ణాజలాలు వచ్చాయని అన్నారు. హైటెక్ సిటీ మహారాష్ట్రకు తరలిపోకుండా పీజేఆర్ పోరాడినట్టు గుర్తు చేశారు. తెలంగాణలో 65శాతం ఆదాయం హైదరాబాద్ నగరం నుంచే వస్తోందన్నారు. నగర అభివృద్ధికి కొందరు అవాంతరాలు, అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రైజింగ్ 2047 ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు ప్రకటించారు. గచ్చిబౌ లి భూముల్లో ఐటీ కంపెనీలు తీసుకొచ్చి లక్షలాది మందికి ఉపాధి కల్పించాలని ప్రయత్నిస్తే.. అభివృద్ధి నిరోధకులు అడ్డుకున్నారని ఆరోపించారు. గచ్చిబౌలి భూములపై న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. నగరంలో నాలాల కబ్జాల కారణంగా వర్షపు నీరు రోడ్లపైకి వస్తోందన్నారు. హైడ్రాతో ఆక్రమణలు తొలగిస్తున్నామన్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రభుత్వం తొలగించిందని గుర్తు చేశారు. హీరో నాగార్జున స్వయంగా ఎన్ కన్వెన్షన్‌కు చెందిన రెండెకరాలు ప్రభుత్వానికి అప్పగించి సహకరించారన్నారు. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని సీఎం తెలిపారు. ప్రపంచం అంతా భారత్ ఫ్యూచర్ సిటీ వైపు చూస్తోందని అన్నారు. మన్మోహన్‌సింగ్, జైపాల్‌రెడ్డితో హైదరాబాద్‌కు మెట్రో, పీవీ నరసింహారావుతో ఐటీ వచ్చిందని తెలిపారు. ప్రధాని మోడీతో హైదరాబాద్ నగరానికి ఏమీ రాలేదన్నారు. బెంగళూరు, చెన్నై, ఏపీకి మెట్రో రైలు.. గుజరాత్‌కు బుల్లెట్ ట్రైన్ ఇచ్చారని తెలిపారు. హైదరాబాద్ నగరానికి వస్తున్న అమిత్ షాను కలిసి మెట్రోకు, ట్రిబుల్ ఆర్‌కు, మూసీకి అనుమతులు ఇవ్వాలని కోరుతామని తెలిపారు. మెట్రోలో తెలంగాణ తొమ్మిదో స్థానానికి దిగజారిందనీ, ఇది కిషన్‌రెడ్డికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఎవరు కుట్రలు చేస్తున్నారో, ఎవరు అభివృద్ధి చేస్తున్నారో ప్రజలు గమనించాలన్నారు. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతుందనీ, శేరిలింగంపల్లి నాలుగు నియోజకవర్గాలుగా అయ్యే అవకాశం ఉ ందని తెలిపారు. పేదలకు అండగా నిలిచిన పీజేఆర్ విగ్రహం ఏర్పాటు కోసం సరైన స్థలాన్ని గుర్తిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాం ధీ, శాసనమండలి చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడిదారులు వెనక్కి వెళ్లొద్దు

## ఫ్యూచర్‌సిటీ భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

## డేటా సెంటర్ల కోసం స్థలాలు సిద్ధం చేయాలి

## మరిన్ని గ్లోబల్ కేపబులిటీసెంటర్లు రావాలి

## 100రోజుల ప్రణాళిక సిద్ధం చేయాలి

## సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఫ్యూచర్ సిటీ భూ సేకరణను తొందరగా పూర్తి చేయాలని, డేటా సెంటర్ల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పరిశ్రమల శాఖకు సంబంధించి జూబ్లీహిల్స్ నివాసంలో సిఎం రేవంత్‌రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ ఇండ్రస్టీస్ నిఖిల్ చక్రవర్తి, టిజిఐసిసి వైస్ చైర్మన్ శశాంక తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ డేటా సెంటర్ల కోసం కావాల్సిన స్థలం సిద్ధం చేయాలని, పెట్టుబడుల కోసం రాష్టానికి వచ్చే పారిశ్రామిక వేత్తలు ఎవరూ వెనక్కి వెళ్లడానికి వీలు లేదని సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నిమ్జ్‌లో మిగిలి ఉన్న భూ సేకరణను తక్షణమే పూర్తి చేయాలని సిఎం ఆదేశించారు.రైతులతో మాట్లాడి భూములు' ఇవ్వడానికి ఒప్పించాలని సిఎం సూచించారు. ఫ్యూచర్ సిటీలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్ ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్ కాంప్లెక్స్ కోసం అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్ ఆర్కిటెక్చర్స్‌ను నియమించుకోవాలని సిఎం రేవంత్ పేర్కొన్నారు. స్పోర్ట్ కాంప్లెక్స్ లో క్రికెట్, ఫుట్‌బాల్, గోల్ఫ్ వంటి అన్ని క్రీడలు ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని, మెగా ప్రాజెక్టులపైనా మంత్రి వర్గ ఉపసంఘం ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశం నిర్వహించి ప్రతిపాదిత ప్రాజెక్టులపై చర్చిస్తుందని సిఎం అన్నారు. 2024 లో గ్లోబల్ కెపబులిటీ సెంటర్స్ వచ్చాయని, 2025లో ఇప్పటికే 25 గ్లోబల్ కెపబులిటీ సెంటర్స్ వచ్చాయని, మరిన్ని సెంటర్స్ వచ్చేలా కృషి చేయాలని, 100 రోజుల ప్రణాళిక సిద్ధం చేసుకొని అధికారులు పని చేయాలని సిఎం రేవంత్ సూచించారు.

# పసుపు బోర్డును ఎన్నిసార్లు ప్రారంభిస్తారు?

## పసుపు పంటకు 15వేల మద్దతు ధర ఇవ్వాలి: కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నిజామాబాద్‌లో పసుపు బోర్డును ఇప్పటికే రెండుసార్లు ప్రారంభించారని.. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మూడోసారి ప్రారంభించేందుకు వస్తున్నారని, ఇలా ఇంకెన్నిసార్లు ప్రారంభిస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే దానికి చట్టబద్ధత కల్పించాల శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పసుపు బోర్డుకు ఇదివరకే ప్రారంభోత్సవాలు చేసిన సంగతి ఎంపీ అర్వింద్ కేంద్ర హెూం మంత్రికి చెప్పలేదేమోనని ఎద్దేవా చేశారు. అమిత్ షా పసుపు పంటకు రూ.15 వేల మద్దతు ధర ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు, యాకుత్‌పురా నియోజకవర్గాలకు చెందిన విద్యార్థులు, యువకులు శనివారం కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరారు. కాగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనకు కవిత నివాళులు అర్పించారు. కాగా, తెలంగాణ జాగృతితో సీపీఐ సాంస్కృతిక విభాగం యువ కళావాహిని కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని కేరళకు చెందిన ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు సందోష్‌కుమార్ తెలిపారు. శనివారం బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో ఆమెతో సందోష్ భేటీ అయ్యారు.

# సమర్థుడికే అధ్యక్ష బాధ్యతలు

## పార్టీ సారథి ఎవరో ఎల్లుండి తేలిపోతుంది

## బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సమర్థ నాయకుడికే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని బీజేపీ జాతీయ ఎన్నికల అధికారి, ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. పార్టీ సారథి ఎవరో మంగళవారం తెలిపోతుందని చెప్పారు. కార్యకర్తల అభిప్రాయం మేరకు పార్టీ నిర్ణయం ఉంటుందన్నారు. శనివారం నల్లగొండలో లక్ష్మణ్ విలేకరులతో మా ట్లాడారు. సామాన్య కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడిగా, రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం బీజేపీలోనే సాధ్యమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ సర్కారును డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల అంశాన్ని మ్యానిఫెస్టోలో పెట్టి, బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చాక.. ఇప్పుడు చేతులెత్తేయాలని చూస్తే.. కర్రు కాల్చి వాత పెట్టడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. కాగా, బీసీలు ఆర్థికంగా బలోపేతం కావాలని ప్రధాని మోదీ చేస్తున్న జన, కులగణనను ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని లక్ష్మణ్ మండిపడ్డారు. శనివారం నల్లగొండలో నిర్వహించిన బీసీ సంఘాల సదస్సులో ఆయన మాట్లాడారు. దేశంలో నెహ్రూ కాలం నుంచి మన్మోహన్‌సింగ్ కాలం వరకు బీసీలకు అన్యాయమే జరిగిందని లక్ష్మణ్ విమర్శించారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి అడుగుతా: రాజాసింగ్

తాను కూడా బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిని అడుగుతానని.. ఇస్తారా.. లేదా..? అన్నది పార్టీ పెద్దల ఇష్టమని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. "నాకు అధ్యక్ష పదవి ఇవ్వరు. ఆ విషయం నాకు తెలుసు. కానీ ప్రయత్నం చేస్తే తప్పేముంది..?" అని వ్యాఖ్యానించారు. నామినేషన్ తేదీ ప్రకటించిన తర్వాత తాను కూడా నామినేషన్ వేయాలా..? వద్దా..? అని ఆలోచిస్తానని తెలిపారు. కాగా, నారాయణగూడ పోలీసు స్టేషన్ పరిధిలోని ఓ దుకాణంలో జరిగిన ఘర్షణపై రాజాసింగ్ వీడియో విడుదల చేశారు. హిందూ సమాజంపై ఇష్టానుసారంగా మాట్లాడే వారిపై కఠిన సెక్షన్లు విధించి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999